వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 236 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఫిబ్రవరి 2025 | వెల : రూ 10/-

# హైదరాబాద్ జిల్లా వక్ఫ్ పరిరక్షణ,సమన్వాయ కమిటీ సభ్యుడుగా నియమితులైన మొమిన్ రోషన్ జమీర్,



ప్రజా స్వేచ్ఛ

మొమిన్ రోషన్ జమీర్, అడ్వకేట్, హైదరాబాద్ జిల్లా వక్ఫ్ పరిరక్షణ మరియు సమన్వయ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి DMWO 2025 ఫిబ్రవరి 24న అధికారిక ప్రకటన విడుదల చేసి, మొమిన్ రోషన్ జమీర్, అడ్వకేట్ ను హైదరాబాద్ జిల్లా వక్ఫ్ పరిరక్షణ మరియు సమన్వయ కమిటీ సభ్యుడిగా నియమించారు. ఈ సందర్భంగా, మొమిన్ రోషన్ జమీర్ గారు తన గుండెల నుంచి వెలువడిన కృతజ్ఞతాభావాన్ని శ్రీ పొన్నం ప్రభాకర్ గారు, గౌరవనీయులు, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి, మరియు శ్రీ పొన్నం అశోక్ గౌడ్ గారు, లీగల్ సెల్ - TPCC చైర్మన్ వారికి తెలియజేశారు. తనపై నమ్మకాన్ని ఉంచినందుకు మరియు మద్దతునందించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తాను తన బాధ్యతలను నిబద్ధత, అంకితభావం మరియు నైతికతతో నిర్వర్తిస్తానని ప్రతిజ్ఞ చేశారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షించడం, అనధికార ఆక్రమణలను అరికట్టడం మరియు వాటిని చట్టబద్ధంగా ఉపయోగించేందుకు ప్రభుత్వ అధికారులు, న్యాయ వ్యవస్థతో సమన్వయం చేసుకోవడం తన ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. చరిత్ర, సంస్కృతి, మతపరంగా గణనీయమైన విలువ కలిగిన వక్ఫ్ ఆస్తులను రక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ చర్యలు సమాజ ప్రయోజనం మరియు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 236 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఫిబ్రవరి 2025 | వెల : రూ 10/-

## ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- మార్చి 3న నోటిఫికేషన్, 20న ఎన్నికలు
- మార్చి 10 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం
- మార్చి 20న పోలింగ్, ఓట్ల లెక్కింపు

హైదరాబాద్,
తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. తెలంగాణలో ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. మార్చి 29 నాటికి ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం -మిగతా 3 లో






## మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు

- రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించలేని దుస్థితి
- ఫీజు రియంబర్స్‌మెంట్‌లో పూర్తి వివక్ష
- 14నెలల మీ పాలనలో ఏ వర్గం సంతృప్తిగా లేదు
- ఇదంతా వదిలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారు
- సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన కిషన్ రెడ్డి

హైదరాబాద్,
రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేయడం ఎంతవరకు న్యాయమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో 14 నెలల -మిగతా 3 లో



## భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

- వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశం
- బ్యాంక్ వ్యాఖ్యలను గుర్తు చేసిన ప్రధాని
- గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ

భోపాల్
భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగు తోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ -మిగతా 3 లో



## ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

### కేసీఆర్ అప్పులకుప్ప చేసి వెళ్లారు

- తెలంగాణ పనుల్లో మోకాలడ్డుతున్న బీజేపీ
- కేసీఆర్ అరెస్ట్ కాకుండా అడ్డుకుంటున్నారు
- ఎమ్మెల్సీ ప్రచారంలో సీఎం రేవంత్ విమర్శలు

కరీంనగర్,
ఎస్సీ వర్గీకరణ అంశంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా -మిగతా 3 లో




## ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

- ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలి
- నీటి పంపకాలపై కేఆర్ఎంబీ వెల్లడి
- కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

హైదరాబాద్,
కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం జరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని -మిగతా 3 లో



## చేసిన అభివృద్ధిని విస్మరించి విమర్శలా..?

- కేసీఆర్‌పై బురదజల్లడమే కాంగ్రెస్ పనా
- తెలంగాణ విముక్తి తరహాలో కాంగ్రెస్ విముక్తి
- కేసీఆర్ ఎత్తిన పిడికిలితోనే ఇది సాధ్యం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వెల్లడి

నిజామాబాద్,
తెలంగాణకు విముక్తి దక్కినట్లే కాంగ్రెస్ పాలన నుంచి ముక్తి కలగాల్సి ఉందని బిఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత అభిప్రాయపడ్డారు. కేవలం ఏడాది



## ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

- ఒక పక్క ప్రమాదం జరిగితే... ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్ : కేటీఆర్

హైదరాబాద్,
ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు, కూలీల ప్రాణాలకు విలువ లేదని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు.. ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి, గ్రాడ్యుయేట్స్‌కు గాలం వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ -మిగతా 3 లో

## బయటకు తెచ్చేందుకు 9 టీమ్స్ రంగంలోకి

- 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం
- ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ రంగంలోకి
- 'ఆక్వా ఐ' పరికరాన్ని పంపించిన నేవీ
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- నాలుగైదు అడుగుల మేర బురద, నీరు చేరిక
- పరిస్థితిపై సీఎం రేవంత్ ఆరా

నాగర్ కర్నూలు,
శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లోపల చిక్కుకున్న 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేశారు. లోపల చిక్కుకున్న వారిని గుర్తించేందుకు నేవీ టీమ్ "ఆక్వా ఐ" పరికరాన్ని టన్నెల్ లోపలికి పంపించింది. గత మూడు రోజులుగా -మిగతా 3 లో




## పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోడీ



హైదరాబాద్
రైతులకు పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం-కిసాన్ నిధులు సోమవారం జమ అయ్యాయి. పీఎం కిసాన్ యోజన కింద 19వ విడత నిధులను నిన్న ప్రధాన -మిగతా 3 లో


# రాష్ట్రంలో ఆమ్జెన్ రూ.1600 కోట్లు పెట్టుబడులు

-న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ప్రారంభం
-బయో ఫార్మా రంగంలో భారీగా పెట్టుబడులు




**హైదరాబాద్,ప్రజా స్వేచ్ఛ**
అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ హైదరాబాద్ లో తమ న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ను సోమవారం ప్రారంభించింది. హైటెక్ సిటీ సమీపంలో ని అమ్జెన్ ఆఫీసు ప్రాంగణంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు అమ్జెన్ ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో అమ్జెన్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే, అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్, అమ్జెన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గుల్లపల్లి, అమ్జెన్ ఇండియా ప్రతినిధి సోమ్ చటోపాధ్యాయ, తదితరులు పాల్గొన్నారు. 2025 నాటికి కంపెనీ విస్తరణలో భాగంగా $200 మిలియన్లు (దాదాపు రూ.1600 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణలో ఆమ్జెన్ మరిన్ని పెట్టుబడులకు ప్లాన్ చేస్తోంది. అమెరికాలో అతిపెద్ద కంపెనీ అయిన ఆమ్జెన్ బయో ఫార్మా రంగంలో యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి శ్రీకారం చుట్టింది. అమ్జెన్ తమ మెడిసిన్ శ్రేణిని మరింత అభివృద్ధి చేసేందుకు తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఏఐ, డేటా సైన్స్ తో డిజిటల్ సామర్థ్యాలను ఈ కొత్త సైట్ అందిస్తుందని పేర్కొన్నారు.

# బీహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం




**పాట్నా, ప్రజా స్వేచ్ఛ**
బీహార్‌లో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పాట్నాలోని మసౌర్హిలోని నూరా వంతెనపై ట్రక్కు, టెంపో వాహనాలు రెండు ఢకొన్నాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై మసౌర్హి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్‌డిపిఓ) సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆదివారం రాత్రి నూరా బ్రిడ్జిపై జరిగిన ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాము. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ప్రమాదంలో టెంపో, ట్రక్కు రెండు వాహనాలు వంతెనపై నుండి పడిపోయాయి. వెంటనే స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచార మిచ్చారు. దీంతో హుటాహుటిన ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు' అని ఆయన అన్నారు.

# మహిళలకు ఆర్థికసాయంపై మాటతప్పిన బిజెపి

-సిఎం రేఖాగుప్తా ఆఫీసు ముందు అతిషి ధర్నా

**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**
మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయంపై బీజేపీ ప్రభుత్వం మొదట్లోనే మాటతప్పిందంటూ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, విపక్షనేత అతిషి ఆరోపించారు. ఆప్ ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి రేఖాగుప్తా కార్యాలయం ఎదుట సోమవారంనాడు నిరసనకు దిగారు. రెండ్రోజులుగా సమయం ఇవ్వాలని సీఎంని అడిగాం. ఇవ్వలేదు. ఈరోజు అసెంబ్లీ సమావేశాల సమయంలో



సీఎంను కలుస్తాం. మోదీ ఇచ్చిన హామీని క్యాబినెట్ తొలిసమావేశాల్లోనే అమలు చేయాలని సీఎంను కోరాం. వాళ్లు వాగ్దాన భంగం చేశారు. మార్చి 8వ తేదీ నుంచి మహిళా సమ్మాన్ యోజన కింద రూ.2,500 తప్పనిసరిగా ఢిల్లీ మహిళలకు చేరాలని ఆశిస్తున్నాం అని అతిషి చెప్పారు. ఖాళీ ఖజానాను తమకు అప్పగించారంటూ సీఎం రేఖా గుప్తా చెప్పడంపై అతిషి మాట్లాడుతూ, పదేళ్ల తర్వాత ఆర్థికంగా బలంగా ఉన్న ప్రభుత్వాన్ని బీజేపీకి తాము అప్పగించామన్నారు. సాకుల కోసం వెతుక్కోకుండా ఇచ్చిన వాగ్దానాలను బీజేపీ నిలబెట్టుకోవాలని సూచించారు. 2015లో ఆప్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఢిల్లీ మొత్తం బడ్జెట్ రూ.30,000 కోట్లు మాత్రమేనని, గత పదేళ్లలో బ్జడెట్ రూ.70,000 కోట్లకు పెరిగిందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు, హామీలను ఏదోసాకుతో ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తారని బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి తాను అనుకుంటూనే ఉన్నానని అన్నారు. కాగా, దీనికి ముందు రేఖాగుప్తా మీడియాతో మాట్లాడుతూ, ఆప్ ప్రభుత్వం వెళ్తూ వెళ్తూ ఖజానాను ఖాళీ చేసి వెళ్లిందని, దీనిపై అధికారులతో సమీక్ష జరిపామని చెప్పారు.

# వంటనూనెల వినియోగం తగ్గించండి

-ఊబకాయంపై ప్రధాని మోడీ ఆందోళన
-ప్రజల్లో అవగాహన కోసం పదిమంది నామినేట్



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
దేశంలో ఊబకాయ సమస్య పెరిగిపోతుందని.. దీనిపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. ఈ సమస్యను అధిగమించాలంటే.. వంట నూనెల వినియోగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి పది మంది ప్రముఖులను నామినేట్ చేశారు. వారిలో ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్, గాయకురాలు శ్రేయోఘోషల్ కూడా ఉన్నారు. ఆదివారం జరిగిన మన్‌కీబాత్ 119వ ఎపిసోడ్ కార్యక్రమంలో మోడీ ఊబకాయ సమస్య గురించి ప్రస్తావించారు. 'గత కొన్నేళ్లుగా దేశంలో ఊబకాయ సమస్య పెరిగిపోతుంది. ముఖ్యంగా చిన్నారుల్లో ఈ సమస్య పెరిగిపోతోంది. ఈ సమస్యను అధిగమించాలంటే తినే ఆహారంలో చిన్న చిన్న మార్పులు చేసుకోవాలని ఆయన సూచించారు. గత కొన్నేళ్లుగా ఊబకాయం కేసులు రెట్టింపయ్యాయి. ఈ గణాంకాలు ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ఎనిమిది మందిలో ఒక్కరైనా ఊబకాయ సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్యను అధిగమించాలంటే ప్రతినెలా పదిశాతం వంట నూనె వినియోగాన్ని తగ్గించాలి. ఈ చిన్న మార్పు ప్రజారోగ్యంపై పెద్ద ప్రభావం చూపుతుంది. మీ ఆహారపు అలవాట్లు మిమ్మల్ని ఫిట్‌గా ఉంచుతాయి. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు.. ఆరోగ్యవంతమైన దేశాన్ని నిర్మించేందుకు క్యాంపెయిన్ నిర్వహించాలి' అని ఆయన అన్నారు. కాగా, ఈ క్యాంపెయిన్‌కు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా, జమ్మూ కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా, యువ షూటర్ మను బాకర్, వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను, ప్రముఖ నటులు దినేశ్‌లాల్ యాదవ్, ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్, మాధవన్, గాయకురాలు శ్రేయా ఘోషల్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని, రాజ్యసభ ఎంపి సుధామూర్తి అను ప్రధాని మోడీ నామినేట్ చేశారు. ఈ మేరకు వీరి పేర్లను మోడీ ఎక్స్ పోస్టులో వెల్లడించారు.

# మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి

-హైదరాబాద్ మెట్రో విస్తరణకు అడ్డుపుల్ల
-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
-నిజామబాద్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సిఎం
-బిఆర్ఎస్, బీజేపీలపై తీవ్ర ఆగ్రహం




**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఒకరు కేటీఆర్ అరెస్ట్‌ను అడ్డుకుంటుంటే, మరొకరు హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నిజామబాద్‌లో శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మాట్లడుతూ బిఆర్ఎస్, బీజేపీపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ విషయంలో కేంద్రం సహకరించకుండా తెలంగాణకు చెందిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు రేవంత్. మెట్రో విస్తరణకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేగంగా కార్యచరణ మొదలుపెట్టింది. నిధులు కొరత ఉన్నప్పటికీ సొంత నిధులతోనైనా ముందుకు సాగేందుకు విశ్వప్రయత్నాలు చేసింది. అయితే భూసేకరణతోపాటు మెట్రో విస్తరణకు అవసరమైన వేలకోట్ల రూపాయలు నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయి. అందులోనూ ఉచిత బస్సు, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మెట్రోను విస్తరించడం భారంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్రంపై ఆధారపడక తప్పలేదు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి . కిషన్ రెడ్డిపై చేసినవి ఆరోపణలు కాదని, తనకు బీజేపీ మంత్రులతో పరిచాయాలున్నాయని, వాళ్లే చెప్పారని రేవంత్ అనడం మాట్లడటం రాజకీయ దుమారం రేపుతోంది.నిధులు విడుదల చేసి, మెట్రో విస్తరణకు సహకరిస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పేరు వస్తుందే కానీ, బీజేపీకి రాదు అని కిషన్ రెడ్డి చెప్పారని రేవంత్ రెడ్డి అన్నారు. మెట్రో ముందుకు వెళ్లకుండా ఆపుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి చెందడం కిషన్ రెడ్డికి ఇష్టం లేదంటూనే తీవ్ర స్థాయిలో విమర్శించారు. మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టు విషయంలో కేంద్రం నుంచి ఏమాత్రం సహకారం రాకపోవడానికి ప్రధాన కారణం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు రేవంత్. యూపిలో గంగా, గుజరజాత్‌లో సబర్మతి, ఢిల్లో యమున ఇలా అనేక నదులు ప్రక్షాళన చేసిన కేంద్రానికి అదే హైదరాబాద్‌లో మూసి ప్రక్షాళన ఎందుకు కనిపించడలేదన్నారు. మూసీ సుందరీకరణకు కేంద్రం నుంచి నిధులు రాకుండా, పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా కావాలనే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పాలమూరు ఎత్తిపోతల పథకంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రం సహకారం లేకుండా నిలిచిపోతున్నాయంటే దానికి ప్రధాన కారణం కిషన్ రెడ్డి మాత్రమేనని రేవంత్ ఆరోపించారు. సిఎం హెూదాలో ఉండి ఓ కేంద్రమంత్రిపై అందులోనూ ఇదే రాష్ట్రానికి చెందిన సినీయర్ బిజెపి నేతపై చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి. హైదరాబాద్‌లో మూసీ పరివాహక ప్రాంత ఓటర్ల ఓట్లతో గెలిచిన కిషన్ రెడ్డి అదే మూసీ అభివృద్ధిని ఎందుకు ఓర్వలేకపోతున్నారని నిప్పులు చెరిగారు రేవంత్. కేవలం ఆరోపణలు చేయడమే కాదు, అదే పార్టీకి చెందిన మంత్రులు చెప్పారని అనడం మరింత అగ్గి రాజేసింది.

# శ్రీలంక అదుపులో 700పైగా బోట్లు

-రామేశ్వరంలో మత్స్యకారుల ఆందోళన

**చెన్నై,ప్రజా స్వేచ్ఛ**
తమిళనాడులోని రామేశ్వరంలో మత్స్యకారులు సోమవారం నుండి నిరవధిక సమ్మెకు దిగారు. శ్రీలంక నేవీ నిర్బంధంలో ఉన్న మత్స్యకారులను, పడవలను వంటనే విడుదల చేయాలని మత్స్యకారుల సంఘం డిమాండ్ చేస్తోంది. 700కిపైగా బోట్‌లను హార్బర్‌లో నిలిపివేయడంతో రామేశ్వరంలోని ఫిషింగ్ హార్బర్ నిర్మానుష్యంగా మారింది. శ్రీలంక నేవీ




నిర్బంధించిన బందీలను వెంటనే విడిపించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానం చేసినట్లు రామేశ్వరం మత్స్యకారుల సంఘం కార్యదర్శి సగాయం పేర్కొన్నారు. మత్స్యకారుల బోట్లను వేలం వేయకుండా చూడాలని కోరారు. త శనివారం రామేశ్వరం నుండి 440 బోట్లలో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లారు. పాల్క్‌బే సముద్ర ప్రాంతంలో చేపల వేట సాగిస్తుండగా, శ్రీలంక నేవీ అధికారులు పెట్రోలింగ్ బోట్‌లో అక్కడికి చేరుకున్నారు. అంతర్జాతీయ సముద్ర సరిహద్దును దాటారంటూ 5 పడవలను, 32 మంది మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నారు. భారతీయ మత్స్యకారులను శ్రీలంకనేవీ అదుపులోకి తీసుకుంటున్న ఘటనలు పెరగడంపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం సంయుక్త కార్యవర్గాన్ని (జెడబ్ల్యుజి) సమావేశపరచాలని విదేశాంగమంత్రి జై శంకరకు రాసిన లేఖలో పేర్కొన్నారు. గత జనవరి నుండి 131 మంది తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నేవీ అదుపులోకి తీసుకుంది. 18 బోట్లను స్వాధీనం చేసుకుంది.

# మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ సెటైర్



**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**
కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి రాకపోవడంపై మంత్రి కొండా సురేఖ తనదైన శైలిలో సెటైర్ వేశారు. నిన్న జరిగిన భారత్-పాక్ క్రికెట్ మ్యాచ్‌లో కోహ్లీ బద్దలు కొట్టిన రికార్డును ప్రస్తావిస్తూ మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ పలు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం పెద్ద రికార్డే కదా అంటూ సెటైర్ వేశారు. దుబాయ్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీం ఇండియా ఘన విజయం సాధించడం హర్షణీయమన్నారు. 6 వికెట్ల తేడాతో భారత్ బంపర్ విక్టరీ కొట్టిన విషయం అందరం టీవీలో చూసి సంబురపడ్డామన్నారు. 14 వేల రన్నులు కొట్టి విరాట్ కోహ్లీ రికార్డు బద్దలు కొట్టగా... మన రాష్ట్ర ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా దాదాపు ఈ 14 నెలల కాలంలో 14 రోజులు కూడా అసెంబ్లీకి రాలేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలకి అందుబాటులో ఉండకపోవడం దేశ రాజకీయ చరిత్రలో పెద్ద రికార్డే కదా అంటూ ఎద్దేవా చేశారు. 14 వేల రన్నులు చేసిన విరాట్ కోహ్లీ ఒకవైపు వార్తల్లో పతాక శీర్షికలలో నిలిస్తే... 14 నెలలుగా ఇంకా విరాట పర్వం వీడని ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా వార్తల్లోకి ఎక్కడం ఆలోచించాల్సిన విషయం కాదా? అంటూ మంత్రి సురేఖ ట్వీట్ చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

(మొదటి తరువాయి)

ముగియనుంది. తెలంగాణలో పదవీకాలం ముగిసే వారిలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, సత్యవతి రాథోడ్?లు బీఆర్?ఎస్? నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎగ్గె మల్లేశం మాత్రం కొద్ది నెలల క్రితమే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా సహన్ ఎమ్?ఐఎమ్? నుంచి ఎమ్మెల్సీలుగా ఉన్నారు. తాజా రాజకీయ పరిణామాలు, ఎమ్మెల్యేల సంఖ్య బలాన్ని పరిశీలిస్తే ఈ ఎన్నికల్లో నాలుగు సీట్లను అధికార కాంగ్రెస్, ఒక స్థానాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ దక్కించుకునే అవకాశం ఉంది. తెలంగాణలోనూ ఐదుగురు ఎమ్మెల్సీలు పదవీ కాలం ముగుస్తోంది. మహమ్మూద్ ఆలీ, సత్యావతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, యగ్గే మల్లేశం, మీర్జా రియాజుల్ హస్సేన్ పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. వీరిలో నలుగురు బీఆర్ఎస్ కు చెందిన వారు.. ఒకరు మజ్లిస్ కు చెందిన వారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు దక్కనున్నాయి. ప్రస్తుతం అసెంబ్లీలో బలా బలాల ఆధారంగా కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. ఒక సీటును మజ్లిస్ సాయంతో గెలుచుకోవచ్చు. అంటే బీఆర్ఎస్ ఒక్క సీటు లభిస్తుంది. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడం ఆ పార్టీకి మైనస్. మజ్లిస్ కు కాంగ్రెస్ పార్టీ ఓ సీటు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. అద్దంకి దయాకర్ , జీవన్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, నీలం మధు ముదిరాజ్, బస్వరాజ్ సారయ్య పేర్లు ప్రచారంలో ఉన్నాయి. బీఆర్ఎస్ తరపున ఎవరికి చాన్సిస్తారన్న దానిపై ఇంకా ఆ పార్టీలో ఎలాంటి చర్చ జరగడం లేదు. కేసీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు కూటమికే దక్కనున్నాయి. యనమల, జంగా కృష్ణమూర్తి , డి.రామారావు, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు పదవీకాలం మ్మగుస్తోంది. వీరిలో ఒక్క జంగా కృష్ణమూర్తి తప్ప అందరూ టీడీపీకి చెందిన వారే. అయితే జంగా కృష్ణమూర్తి కూడా ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. ఐదుగురు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్సీల పదవి కాలం ముగుస్తోంది. ఇప్పుడు ఐదు ఎమ్మెల్సీ సీట్లు కూటమికే దక్కనున్నాయి.

# ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

(మొదటి తరువాయి)

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో వివరించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అప్పుల వల్ల రాష్ట్రం ప్రతినెలా రూ.600 కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తేదీన వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఆయన పాలనలో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో నోటిఫికేషన్ల హామీలు ఇచ్చినా, అధికారంలో ఉన్నప్పుడు వాటిని అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేసినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్,మంచిర్యాలలో మాట్లాడిన సీఎం.. పీఎం మోదీ హైదరాబాద్ వచ్చి మందకృష్ణ మాదిగను కౌగిలించుకుంటారని, కానీ వర్గీకరణ మాత్రం చేయరని విమర్శించారు. తాము వర్గీకరణపై అసెంబ్లీ తీర్మానం చేసి ఆమోదింపజేశామని గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా కేంద్రంపై కిషన్ రెడ్డి ఒత్తిడి తెచ్చారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నారు, నాకు క్రెడిట్ వస్తదని తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. సట్టభద్రులు అండగా నిలబదండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తానని సిఎం అన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేయకుండా బీజేపీ అడ్డుకుంటోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ను బీజేపీ బ్లాక్ మెయిల్ చేస్తోందన్నారు. కేటీఆర్ అరెస్టు కాకుండా చూస్తున్నందుకు బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోంది. కార్ రేసులో కేటీఆర్ ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు.. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుండి రప్పిస్తారు. బండి సంజయ్ శాఖ పనే కదా ఇది..? సారు రాగానే బొక్కలో వేస్తాం.. వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. ఊగితాలు ఇచ్చి డ్రామాలు చేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఏడాది వ్యవధిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో 11,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కూడా చేపట్టామని వెల్లడించారు. అంతేకాదు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా పూర్తిస్థాయిలో సేవా నిధులు అందించలేని స్థితికి రాష్టాన్ని కేసీఆర్ ప్రభుత్వం నెట్టివేసిందని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల పెండింగ్ బకాయిలు ఉండగా, తమ ప్రభుత్వం వచ్చాక వాటిని చెల్లించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను నిర్లక్ష్యం చేసిందని, దీని వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, పదోన్నతులు, బదిలీలను అమలు చేసినట్లు వివరించారు. రాహుల్ గాంధీ ఆశయాల మేరకు తెలంగాణ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎవరూ చేయలేని సాహసం చేసి, కులగణనను చేపట్టిందని ప్రకటించారు. వందేళ్లుగా జరగని కులగణనను సమర్థవంతంగా నిర్వహించి, సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం పాటుపడుతోందని స్పష్టం చేశారు.

# మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ పాలన అసంతృప్తిగా ఉందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత, పెన్షనర్లు, కళాశాలల యాజమాన్యాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణిపట్ల భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. 14నెలల మీ పాలనలో ఆయా వర్గాలేవీ సంతృప్తిగా లేరనేది నిస్సందేహమని, ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీలను సైతం మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారంటూ ఆయన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. వాళ్లకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను కూడా కాలరాస్తున్నారని, ఆఖరుకు ఉద్యోగులకు, పెన్షనర్లకు రొటీన్‌గా అందాల్సిన చెల్లింపులను, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా చెల్లించకుండా జాప్యం చేస్తూ వారిని తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురిచేయడం దురదృష్టకరమని ఆయన లేఖలో పేర్కొన్నారు. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పేరుతో ఉద్యోగులు, పెన్షనర్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడమనేది ప్రభుత్వ పాలనలో రోటీన్‌గా జరిగే వ్యవహారమన్నారు. కానీ వాటిని కూడా మీరు చెల్లించకపోవడంవల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.8,200 కోట్లు బకాయి పడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పట్ల మీరు అనుసరిస్తున్న నిర్లక్ష్యానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని, ప్రభుత్వాన్ని నమ్ముకుని నిజాయితీగా పనిచేసే ఉద్యోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో, వారికి మీరు ఏ సందేశం ఇవ్వదలచుకున్నారో ఒక్కసారి ఆలోచించండన్నారు. అంతేకాకుండా..'ఇంకా బాధాకరమైన విషయమేమిటంటే గత ఏడాది 2024లో 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. ఈ ఏడాది మరో 10వేల మంది రిటైర్ కాబోతున్నరు. వారికి పదవీవిరమణకు సంబంధించిన ప్రయోజనాలను రూ.11 వేల కోట్ల రూపాయలు చెల్లించాలి. నేటి వరకు ఒక్కరికి కూడా చిల్లిగవ్వ కూడా ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. జీతం పైసల నుండి సొంతంగా జీపీఎఫ్‌లో దాచుకున్న సొమ్మును కూడా చెల్లించక పోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిత్యం మంత్రుల పేషీల చుట్టూ, అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. దశాబ్దాల తరబడి ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు మీరిచ్చే ప్రతిఫలం ఇదేనా? ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో మీరు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపూరిత విధానంతో తీరుతో లక్షలాది విద్యార్థులు, వందలాది మంది కళాశాలల యాజమాన్యాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. రాష్ట్రంలో ఇంటర్ నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ వంటి కోర్సులను చదువుతున్న దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారు. కానీ గత బీఆర్ఎస్ పాలకులు గానీ, ప్రస్తుతమున్న మీ ప్రభుత్వం కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంవల్ల దాదాపు రూ.7,500 కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి. బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం కారణంగా కాలేజీల నిర్వహణ భారమై రాష్ట్రవ్యాప్తంగా వందలాది కాలేజీలు మూసివేతకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో కాలేజీలు మూతపడ్డాయి. 90? కాలేజీ యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు సకాలంలో ఇవ్వలేని కారణంగా కాలేజీల సిబ్బంది ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. అప్పులు పెరగడంతో ఆయా కాలేజీల నిర్వహణ కూడా భారంగా మారింది. సరైన వేతనాలు చెల్లించలేకపోవడంతో..విద్యా ప్రమాణాలు కూడా దెబ్బతింటున్నాయి.

# బయటకు తెచ్చేందుకు 9 టీమ్స్ రంగంలోకి

(మొదటి తరువాయి)

టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని బయటకు తెచ్చేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల నాలుగైదు అడుగుల మేర బురద, నీరు ఉన్న కారణంగా వారి వద్దకు చేరుకోవడం కష్టంగా మారింది. నాగర్ కర్నూలు జిల్లాలోని దోమలపెంట సమీపంలో SLBC టన్నెల్ లోపల 14వ కిలోమీటర్ వద్ద టన్నెల్ బోరింగ్ మెషిన్ తో వర్క్ చేస్తుంటే ఒక్కసారిగా మూడు మీటర్ల మేర పైకప్పు కూలిపోవడంతో విషాదం నెలకొంది. ఆ సమయంలో దాదాపు 50 మంది ఉండగా.. బోరింగ్ మెషీన్ అవతల వైపున ఉన్న అధికారులు, కార్మికులు మొత్తం 42 మంది రెండు, మూడు కిలోమీటర్లు వరకు పరిగెత్తి.. అక్కడి నుంచి లోకో ట్రైన్ ద్వారా ప్రయాణించి సొరంగం ఎంట్రీ పాయింట్ కు చేరుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. టన్నెల్ బోరింగ్ మెషిన్ లోపలి వైపున ఉన్న ప్రాజెక్టు ఇంజినీర్లు, కార్మికులు కలిసి మొత్తం 8 మంది టన్నెల్ లోపల చిక్కుకుపోయారు. వారిని బయటకు తెచ్చేందుకు మొత్తం 9 టీమ్స్ రంగంలోకి దిగాయి. అటు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ ఇతర సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. టన్నెల్ లోపల బురద, నీరు పేరుకుపోయిన పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ర్యాట్ హోల్స్ మైనర్స్‌ను రంగంలోకి దింపనుంది. వాస్తవానికి ర్యాట్ హోల్ మైనింగ్ అనేది ప్రమాదకరమైన విధానం కాగా, ఏం చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఆ విధానానికి మొగ్గ చూపింది. బొగ్గు గనుల నుండి బొగ్గును వెలికి తీయడంలో ర్యాట్ హోల్ మైనింగ్ టెక్నిక్ వినియోగిస్తారని తెలిసిందే. ర్యాట్ హోల్ టెక్నిక్ ద్వారా బొగ్గు గనుల్లో సన్నని, సమాంతర మార్గం ఏర్పాటు చేసి.. బొగ్గు వరకు చేరుకుని దాన్ని బయటకు తీసేందుకు గుంతలను తవ్వుతారు. ఈ విధానంలో సమస్య ఏంటంటే.. ఆ గుంతలు 4 అడుగుల వెడల్పు ఉండటంతో, ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే అందులో నుంచి వెళ్లడానికి సాధ్యపడుతుంది. కార్మికులు గనులలోకి ప్రత్యేక పనిముట్లతో, నిచ్చెనల సాయంతో, మరింత సురక్షితంగా లోపలికి ప్రవేశించి జాగ్రత్తగా పనులు చేపడుతుంటారు. శ్రీశైలం కొండను తవ్వుతున్న బోరింగ్ మెషీన్ అటూఇటూగా ఇలాగే ఉంటుంది. SLBC భూగర్భాన్ని తొలిచేస్తూ, టన్నెల్‌ను నిర్మించడంలో బాహుబలి వంటి ఈ బోరింగ్ మెషీనే కీలకం.

## భారత్ మాటలే కాదు..చేతల్లో చూపిస్తున్నాం

(మొదటి తరువాయి)

ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10,12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నానని మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థ పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపారరంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.ం

## ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

(మొదటి తరువాయి)

ఏర్పాటు చేశారు. కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మన్ సమావేశానికి హాజరయ్యారు.ప్పటికే ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నందన్న తెలంగాణ శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేసింది. నీటి అవసరాలపై ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్ఎంబీ సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రస్తుత ఏడాది కృష్ణా జలాల్లో తెలంగాణకు 131, ఆంధ్రప్రదేశ్ కు 27 టీఎంసీలు మిగిలి ఉన్నాయని ఇటీవల బోర్డు తేల్చింది. ఈ నెల11 వ తేదీ వరకు నాగార్జున సాగర్?లో 510 అడుగుల పైన 63, శ్రీశైలంలో 834 అడుగుల పైన 30 టీఎంసీల నీరు మిగిలి ఉంది. రెండు జలాశయాల్లో నీటి నిల్వలు, జూన్ - జూలై వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ ఔట్ లెట్ల నుంచి నీరు తీసుకునే ప్రణాళిక వివరాలు ఇవ్వాలని రెండు రాష్ట్రాలను ఇప్పటికే బోర్డు కోరింది. అటు ఆంధ్రపదేశ్ ఎక్కువ నీటిని ఉపయోగించుకుంటోందని, తెలంగాణ ప్రభుత్వం బోర్డు కేంద్ర ప్రభుత్వానికి కొన్ని రోజులు క్రితం ఫిర్యాదు చేసింది.ం

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

(మొదటి తరువాయి)

కుప్పకూలి ఎనిమిది మంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగజారుడు రాజకీయమేనని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రికే జరిగిన ఘోర దుర్ఘటనపై సీరియస్‌నెస్ లేకపోతే, ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటది, రెస్క్యూ ఆపరేషన్ ఎలా ముందుకు సాగుతదని ప్రశ్నించారు. ఓట్ల వేటలో జిల్లాలకు జిల్లాలు చుట్టి వచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ.. ఒక్కసారి క్షతగాత్రుల ఆర్తనాదాలతో మిన్నంటుతున్న ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు వెళ్లే టైమ్ లేదా అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా అంటూ ధ్వజమెత్తారు. ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓవైపు సహాయక చర్యలు కొలిక్కి రాకముందే, ఇరుక్కున వారు బతికుండే అవకాశం కనిపించడం లేదని సర్కారు చేతులెత్తేస్తున్న తీరు, మరోవైపు సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మరిచి ఎన్నికలే మా తొలి ఎజెండా అనే ముఖ్యమంత్రి, సర్కారుకు కనీస మానవత్వం కూడా లేదా అన్నారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు, ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి గ్రాడ్యుయేట్స్ కు గాలం వేసేందుకు సిద్ధమైన సీఎంను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. సరైన సమయంలో కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాత పెడ్తారని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చేసిన అభివృద్ధిని విస్మరించి విమర్శలా..?

(మొదటి తరువాయి)

కాలంలోనే తెలంగాణ ఆగమయ్యిందని అన్నారు. అభివృద్ధి వెనక్కి పోయిందన్నారు. ఆరు గ్యారెంటీలతో మభ్య పెట్టిన నేతలకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. మళ్లీ తెలంగాణను గాడిలో పెట్టడం కెసిఆర్‌తో మాత్రమే సాధ్యమని అన్నారు. ఇప్పుడు కెసిఆర్ యుద్ధం మొదలు పెట్టారని, ఆయన ఏ పని మొదుల పెట్టినా విజయం సాధించే వరకు వదలరని ఆమె ఆర్ఎన్ఎతో మాట్లాడుతూ అన్నారు. తెలంగాణ పురోగించినట్లే దేశం కూడా ముందుకు సాగాల్సి ఉందన్నారు. మోడీ పదేళ్ల పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదని ఆమె అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేసి గుర్తింపు తీసుకుని వచ్చారని అన్నారు. తెలంగాణ బ్రాండ్ క్రియేట్ చేశారని అన్నారు. కానీ నేటి రేవంత ప్రభుత్వం కేసీఆర్‌పైనా బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల విమర్శలను రానున్న రోజుల్లో పార్టీ కార్యకర్తలే తిప్పికొట్టాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సింహం లాంటిదని ప్రజల గుండెల్లో ఎప్పుడు రారాజుగా నిలుస్తుందన్నారు. ఆనాటి అభివృద్ధి సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ కార్యకర్తలే తీసుకుని వెళ్లాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు.

# పీఎం కిసాన్ నిధుల్లు విడుదల చేసిన మోడీ

(మొదటి తరువాయి)

మంత్రి నరేంద్ర మోడీ విడుదల చేశారు. బీహార్‌లోని భాగల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా రూ.22 వేల కోట్లకు పైగా నిధులను విడుదల చేశారు. ఈ నిధులతో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. పీఎం కిసాన్ పథకం కింద ఒక్కో విడత రూ.2 వేల చొప్పున ఏడాదికి మూడు విడతలు మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో జమ అవుతాయి.

## సంపాదకీయం

# ద్వేష భాషణం

పాలన తామనుకున్నట్టుగా సాగాలంటే ఏలినవారు ఎప్పుడూ ప్రజల్లో ఏదో ఒక అశాంతిని రగిలించాలన్న 'సూత్రం' బీజేపీకి బాగా వంట బట్టినట్టున్నది. 'మందిరాలు - మసీదులు' మొదలు 'హిజాబ్ హలాల్', 'మణిపూర్' వరకూ అవి సృష్టించిన మంటలు చల్లారనే లేదు, ఇప్పుడు సరికొత్తగా 'మహా కుంభమేళా'లో వరుసగా చోటుచేసుకున్న ఘటనలపట్ల ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలపై స్వయంగా ప్రధానే ఎదురుదాడికి దిగుతున్నారు. 'హిందూ విశ్వాసాన్ని ద్వేషించేవారు శతాబ్దాలుగా అక్కడక్కడా ఉంటూనే ఉన్నారు. వీరికి మద్దతివ్వడం ద్వారా విదేశీశక్తులు కూడా మన దేశాన్ని, మతాన్ని బలహీనపరచాలని చూస్తున్నాయి. సమాజాన్ని విభజించి ఐక్యతను బద్దలు కొట్టడమే వారి ఎజెండా' అని మోడీ విమర్శలను లంకించుకున్నారు. ప్రధాని ఏ రాష్ట్ర పర్యటనకు వెళ్లినా అక్కడ వల్లించే ప్రవచనాలు వారి రాజకీయ ప్రయోజనాలనే తప్ప, ప్రజా ప్రయోజ నాలను ప్రతిబింబించకపోవడం గర్హనీయం. నిన్నటికి నిన్న మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్‌లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శంకుస్థాపన కార్యక్రమంలో పై విమర్శలు చేయడం గమనార్హం. మనకు విశ్వాసాలు అనేకం. ఆధ్యాత్మికతలో, భక్తిలో ఉండేది విశ్వాసమే. ఇందులో విద్వేషానికి, విధ్వంసానికి, వైరుధ్యాలకు తావేవుండదు. కానీ కాల ప్రవాహంలో ఆధిపత్య, రాజకీయశక్తులు తమ ప్రయోజనాల నిమిత్తం విశ్వాసాలను విద్వేషాలుగా మార్చి జనాన్ని విభజనకు గురి చేస్తూ తమ పబ్బం గడుపుకుం టున్నాయి. అందులో ఒక అడుగు ముందుండేది కాషాయ పరివారమే. జన సమూహాల్లో ఉన్న భక్తిభావానికి, మత పరమైన విద్వేష చర్యలకు ఎలాంటి సంబంధమూ లేదు. ఏ మతావలంబకులైనా మనుషులే కదా! విధ్వంసక మూకలకు ఇవన్నీ వినిపించవు. ఉద్వేగాలను రెచ్చగొట్టి విద్వేషాల మంటల్ని విస్తరింపజేసున్న ఉన్మత్త ఆధిపత్య వర్గాలకు, నిజమైన ప్రజల జీవన విధానము ఏమిటో ఎలా తెలుస్తుంది! నిత్యం మతవైరుధ్యాలను పెంచేవారు భక్తి ఎలా ఉంటుందో చూడగలుగుతారా! లేదు కదా! అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో గత దశాబ్ద కాలంగా మనుషుల్ని విభజించే, భయాన్ని సృష్టించే, మన సమాజంలోని పెద్ద సెక్షన్‌ను వేరు చేసే విద్వేష రాజకీయాలను చూస్తున్నాం. సామాజిక జీవనంలో మత విద్వేషం బుసలు కొడుతున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని 'ప్యూ రీసెర్చ్ సెంటర్' తాజా నివేదిక వెల్లడించింది. అందులోనూ మోడీ,షా,యోగిలే ముందు వరుసలో ఉన్నారని కూడా అది స్పష్టం చేసింది. ముస్లింల ఇండ్లను బుల్డోజర్లతో కూల్చేయడం, సైద్ధాంతికంగా, రాజకీయపరంగా విమర్శించిన ప్రొఫెసర్లు, యూని వర్సిటీ విద్యార్థులపై దేశద్రోహ కేసులు బనాయించడం, హలాల్, నమాజ్, మసీద్-మందిరం.. ఇలా విద్వేషాలను రెచ్చగొట్టే ఘటనలన్నింటికి కారకులెవరూ? మహమ్మద్ ప్రవక్తను తూలనాడుతూ బీజేపీ నేతలు నూపుర్ శర్మ, నవీన్ జిందాల్ చేసిన హేయమైన వ్యాఖ్యలపై అంతర్జాతీయ సమాజం దుమ్మెత్తిపోసిన సంగతి ప్రధానికి గుర్తు లేదా?

తమకు తామే హిందూ మతానికి ప్రతినిధులుగా ప్రకటించేసుకుని, మైనారిటీలపై విద్వేషాన్ని కురిపిస్తూ%ా% తమ రాజకీయ అధికారానికి బాటలు వేసుకున్న పార్టీ బీజేపీ. వీరి కారా?నాల్లో తయారయ్యే విద్వేషం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. త్రివేణి సంగమంలో మహా కుంభమేళా ప్రారంభమైన నాటి నుంచి, ఆ పేరిట జరిగిన వరుస ప్రమాదాల్లో ఎంతమంది అసువులు బాసారో లెక్కలేదు. మౌని అమావాస్య నాటి ఘటనలో ముప్ఫై మంది మృతి చెందారని తెలిపారు. కానీ, అంతకు కొన్ని రెట్ల మంది మరణించారని, క్షతగాత్రులయ్యారని ప్రతిపక్షాలు, ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అవి నిజం కాదా? లేదంటే ప్రయాగ్‌రాజ్‌కు బయలుదేరిన యాత్రికులు ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో చోటుచేసుకున్న తొక్కిసలాటలో పద్దెనిమిదిమంది మరణించడం వాస్తవం కాదా? ఇంకా కొందరి పరిస్థితి విషమంగానే ఉందనే వార్తలు ఆందోళన కలిగిస్తుంటే వారిని పట్టించుకోకుండా ప్రతిపక్షాలు హిందుమతంపై దాడి చేస్తున్నాయనడం ప్రధాని స్థాయి వ్యక్తికి తగునా? ప్రయాగ్‌రాజ్‌లో నీరు కలుషితం అయిందని, సాన్నానికి కూడా ఆ నీరు పనికి రాదని కేంద్రప్రభుత్వ సంస్థ ఇచ్చిన నివేదికనే తమరి ముఖ్యమంత్రి తప్పుపట్టారు. దాన్ని ఏమంటారు? తమ ప్రభుత్వంపై దాడి అంటారా? మైనారిటీల పట్ల, ప్రశ్నించేవారి పట్ల విద్వేషం పెంచుకున్న తర్వాత ప్రజాస్వామిక పాలన ఎలా చేయగలుగుతారు? విద్వేషాలను రెచ్చగొడుతూ మత వైషమ్యాలకు కారణమైతే అది ప్రజాస్వామ్యం ఎలా అవుతుంది? విద్వేషాలను రెచ్చగొట్టడం జాతీయ సమైక్యత, సమగ్రతలకు పెను ప్రమాదం. అలాంటి మతోన్మాద శక్తులు, వాటిని ప్రోత్సహించేవారు దేశానికి ప్రమాదకరం. ఏ మాటల వెనుక ఎలాంటి అర్థాలు దాగు న్నాయో తెలియనంతకాలం జనం మళ్లీ మళ్లీ మోసపోతూనే ఉంటారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రధాని ఇలాంటి మతపరమైన వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.

# యుద్ధాలతో పాఠాలు నేర్వని అగ్రదేశాలు!



ఉక్రెయిన్ యుద్ధానికి మూడేళ్లు పూర్తయ్యాయి. ఉక్రెయిన్ యుధం కారణంగా ఈ మూడేళ్లలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. అనేక దేశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభావితం అయ్యాయి. రష్యా అధినేత పుతిన్ అహంకారం, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మూర్ఖత్వం కారణంగా ఇరు దేశాల ప్రజలు కూడా తీవ్రంగా నష్టపోయారు. అయినా యుద్ధం అయిపోయిదంనడానికి లేకుండా పోయింది. అడపాదడపా దాడులు సాగుతూనే ఉన్నాయి. అలాగే ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధం కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతానికి నివురుగప్పిన నిప్పులా ఉంది. ప్రపంచంలో రాజ్యాధినేతల కారణంగా చిన్నచిన్న దేశాలు చిగురుటాకులా వణుకుతున్నాయి. ఒక్క ఉక్రెయిన్ యుద్ధం కారణంగానే ప్రపంచం ఎంతగా నష్ట పోయిందీ అందరికీ తెలుసు. ప్రధానంగా ధరలపై విపరీత ప్రభావం చూపింది. ఆర్తిక వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయి. ఈ సమయంలో అన్ని దేశాలు ఉమ్మడి నిర్ణయం తీసుకుని భవిష్యత్ యుద్ధాల నివారణకు పూనుకోవాలి. మధ్యయుగాల్లో దాడులతో ఆయా దేశాలను కబళించిన రాజ్యకాంక్ష ఉన్న నేతల తరహాలోనే నేటి అగ్రరాజ్యాలు వ్యవహరిస్తున్నాయనడానికి ఎలాంటి సంకోచం అవసరం లేదు. ఇలా సైనిక పాటవం ఉన్న దేశాలు ఇదిగో యుద్ధం అదిగో యుద్ధం అంటూ పరిస్థితులను వేడెక్కించడం కారణంగా ప్రజల బతుకులు ఛిద్రం అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఇప్పుడు ప్రతి దేశం సైనికంగా బలపడాలి. అలాగే చుట్టుపక్కల ఉన్న దేశాలు సైనిక కూటమిగా ఏర్పడాలి. ఇతరదేశాల దాడులను తట్టుకునేందుకు సైనికంగా బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరాన్ని ఉక్రెయిన్ యుద్ధం పాఠాలు నేర్పు తోంది. లేకుంటే ఉక్రెయిన్‌లా లొంగిపోక తప్పదు. ఇటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్ అధినేత జెలెన్÷-స్కీనే తప్పుపట్టారు. ఆయన టర్మ్ అయిపోయిన నేతగా ప్రకటించారు. అలాగే గాజాను ఆక్రమించు కుంటామని అన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ఆపడానికి రష్యాను కట్టడి చేయడానికి ప్రపంచదేశాల్లో ఏ ఒక్కటీ ప్రయత్నించలేదు. అగ్రరాజ్యాలు తలచుకుంటే ఏ దేశం మీదయినా దాడులు చేయవచ్చని తాజాగా ఉక్రెయిన్ యుద్ధంతో మరోమారు తేలిపోయింది. సైనికపరంగా..ఆర్థికంగా బలంగా ఉంటే చాలని రష్యా, అమెరికాలు తేల్చేశాయి. ఇక అణు సామర్థ్యం ఉంటే అంతే సంగతులు. రేపు చైనా కూడా ఇదే నీతిని అవలంబిస్తుందని వేరుగా చెప్పనక్కర లేదు. పక్కనే ఉన్న తైవాన్ తమ భూభాగమే అని వాదిస్తోంది. అనేకమార్లు దాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేసింది. భారత్‌తో గిల్లి కజ్జాలు పెంచు కుంటోంది. భారత్‌లో ఉన్న అరుణాచల్ తమదే అంటోంది. టిబెట్‌ను అప్పనంగా ఆక్రమించుకుంది చాలక, పాక్‌ను ఎగదోస్తోంది. రెండో ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచం అత్యంత ప్రమాదకరపరిస్థితిలో ఉందని తాజా ఘటనలు రుజువు చేశాయి. గత ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే అగ్రరాజ్యాలుగా ఎదిగిన అమెరికా, రష్యాలు దాడులకు తెగగబడుతూనే వచ్చాయి. అమెరికన్లు 1975లో వియత్నాం నుంచి నిష్క్రమించారు. 28 సంవత్సరాల అనంతరం 2003లో ఇరాక్‌ను ఆక్రమించారు. సోవియట్ యూనియన్ సైన్యం 1989లో అఫ్ఘనిస్తాన్ నుంచి వెనక్కి వెళ్లిపోయింది. తరవాత తాలిబన్లను అణచివేసే క్రమంలో అమెరికా అఫ్గాన్‌లో పాగా వేసి చేయి కాల్చు కుంది. 33సంవత్సరాల అనంతరం రష్యా సైన్యం ఉక్రెయిన్‌ను దురాక్రమించింది. అమెరికా రష్యాల అగ్రరాజ్య అభిజాత్యాలకు సమస్త ప్రపంచమూ, ముఖ్యంగా వియత్నాం, అఫ్ఘానిస్తాన్, ఇరాక్, ఉక్రెయిన్‌లు భయానక మూల్యాన్ని చెల్లించుకుంటూనే ఉన్నాయి. ఏ చిన్న కారణం దొరికినా అగ్రరాజ్యాలు తమ ప్రతాపం చూపిస్తున్నాయి. రష్యా, అమెరికాల సరసన ఇప్పుడు చైనా కూడా చేరబో తున్నది. తన ప్రతాపం చూపేందుకు అది అడపాదడపా యత్నిస్తూనే ఉంది. భారత్ వంటి పెద్ద దేశాన్ని కూడా అది భయపెడుతూనే ఉంది. ఇలా పొరుగు దేశం ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడమే ఇందుకు తాజా ఉదాహరణగా చెప్పుకోవాలి. అగ్రరాజ్యాలు గతంలో పాల్పడిన సైనిక దుస్సాహసాల గురించి ప్రపంచం ఇప్పుడు ఆలోచించాలి. వియత్నాం, ఇరాక్‌లో అమెరికా, అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ యూనియన్ ఇటువంటి దుస్సాహసాలకే పాల్పడ్డాయి. ఆ మూడు సైనిక జోక్యాలు అంతిమంగా విఫలమయ్యాయి. దురాక్రమించుకున్న దేశంలో ప్రజల జీవితాలను ఛిద్రం చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ప్రతికూల పర్యవసానాలకు ఈ దురాక్రమణలు దారితీశాయి. 1965లో అధ్యక్షుడు లిండన్ జాన్సన్ వియత్నాంలో అమెరికా జోక్యంతో మొదలయ్యింది. అయితే వియత్నాం అమెరికాను నిలువరించడంలో గట్టిగానే పోరాడింది. క్యూబా విషయంలోనూ అమెరికాకు గట్టి ఎదురుదెబ్బే తగిలింది. 1979 డిసెంబర్‌లో అఫ్ఘాని స్తాన్‌ను ఆనాటి సోవియట్ యూనియన్ ఆక్రమించుకుంది. అఫ్ఘాన్‌లో సోవియట్ యూనియన్ ఒక దశాబ్దం పాటు తిష్ఠవేసింది. అయితే రష్యాను వ్యతిరేకించే క్రమంలో అమెరికా తాలిబన్లను సృష్టించింది. విషాద మేమిటంటే సోవియట్ వ్యతిరేక పోరు మత ఛాందసవాదతత్వాన్ని సంతరించుకుంది. అంతర్యుద్ధం కారణంగా అఫ్ఘాన్ శిథిలం అయ్యింది. వియత్నాం నుంచి అమెరికా నిష్క్రమించినట్టుగానే సోవియట్ అఫ్ఘాన్ నుంచి నిష్క్రమించక తప్పలేదు. అఫ్ఘాన్ అనంతరం ఇరాక్‌ను దురాక్రమించేందుకు అమెరికా దాడులు చేసింది. ఇరాక్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనే కట్టుకథను అమెరికన్ పాలకులు ప్రచారం చేశారు. నిజానికి ఇరాక్‌ను దురాక్రమించుకోవడం అగ్రరాజ్య దురహంకార చర్య తప్ప మరోటి కాదు. అలా అక్కడి సద్దాం ప్రభుత్వాన్ని కూలదోయడమే గాకుండా అతడిని ఉరితీసే వరకు నాటి అధ్యక్షుడు బుష్ నిద్రపోలేదు. ఇలా జరిగిన ఘటనలన్నీ ఇప్పటికీ ప్రపంచాన్ని కలవరపెడుతూనే ఉన్నాయి. వియత్నాం, ఇరాక్‌లు అమెరికాకు భౌగోళికంగా వేల కిలోమీటరల్ దూరంలో ఉన్నాయి. అఫ్ఘానిస్తాన్ సోవియట్ యూనియన్ సరిహద్దులకు సమీపంలో ఉన్న దేశం. ఉక్రెయిన్, రష్యన్ ఫెడరేషన్‌కు పొరుగు దేశం. తాను ప్రపంచ ఏకైక అగ్ర రాజ్యాన్ని కనుక ఎక్కడైనా సరే ఎవరూ తన మాటను జవ దాటకూడదనే అహంకారమే ఇరాక్ ఆక్రమణకు అమెరికాను పురిగొల్పింది. వియత్నాం, అఫ్ఘాన్, ఇరాక్, ఉక్రెయిన్లలో అగ్రరాజ్యాల దాడులు అన్నీ అహంకారపూరితంగా సాగినవే అని చెప్పాలి. అలాగే 1979లో అఫ్ఘాన్‌ను సోవియట్ యూనియన్, ఇప్పుడు ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడం పూర్తిగా న్యాయవిరుద్ధం. అధికారంలో ఉన్న అమెరికా, రష్యా నేతల అహంకారమే అందుకు పురిగొల్పాయని భావించాలి.

# శ్రామిక జనావళిపై ప్రపంచవ్యాప్తంగా దౌర్జన్యం




ప్రస్తుతం మలిదశలో ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక ప్రజానీకం మీద జరుగుతున్న దౌర్జన్యాలు పెట్టుబడిదారీ వ్యవస్థ తొలిదశ నాటి దౌర్జన్యాలను తలపిస్తున్నాయి. ఈ దౌర్జన్యం కేవలం మూడవ ప్రపంచ దేశాల శ్రామికుల మీద మాత్రమే కాక, సంపన్న పశ్చిమ దేశాల్లో సైతం సాగుతోంది. ఈ దౌర్జన్యం మూడు స్థాయిల్లో-ఆర్థిక, రాజకీయ, సైద్ధాంతిక స్థాయిల్లో- ఉంది.

ఆర్థికంగా సాగుతున్న దౌర్జన్యం గురించి ఎక్కువగానే చర్చిస్తున్నాం. ద్రవ్యోల్బణం వేగంగా పెరిగి పోవడం, నిరుద్యోగం చాలా ఎక్కువ స్థాయికి చేరుకోవడం ప్రస్తుతం పెట్టుబడిదారీ వ్యవస్థను బలంగా పీడిస్తున్నాయి. ప్రత్యే కించి అమెరికాలోని బడా పెట్టుబడిదారీ వర్గం ఎవరికి వారుగా తమ లాభాల వాటాలను పెంచుకోడానికి పూను కోవడంతో మొదలై, తర్వాత యావత్ పెట్టుబడిదారీ ప్రపంచానికీ ఆ ధోరణి విస్తరించినందువలన దాని పర్యవ సానంగా ద్రవ్యోల్బణం మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచాన్ని ఆవరించింది. (ఈ క్రమాన్ని నేను మరో వ్యాసంలో తర్వాత వివరిస్తాను) ద్రవ్యోల్బణం కారణంగా నిరుద్యోగం పెరిగింది. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి పెట్టుబడి దారీ ప్రభుత్వాలు ఉద్యోగాలమీద వేటు వేయడానికి పూనుకున్నాయి. దానివలన కూడా నిరుద్యోగం మరింత పెరిగి పోతోంది. నిరుద్యోగం పెరిగితే, అప్పుడు పెరిగే ధరలకు అనుగుణంగా తమ వేతనాలను పెంచమని పోరాడేందుకు కార్మికులవద్ద శక్తి ఉండదని, వేతనాలపై చేయవలసిన ఖర్చు తగ్గిపోతే ద్రవ్యోల్బణం దానికదే అదుపులోకి వస్తుందన్నదే ప్రభుత్వాల ఆశ. బ్రిటన్‌లో పారిశ్రామిక విప్లవంగా అభివర్ణించే తొలిదశలోని పెట్టుబడిదారీ వ్యవస్థలో పేదరికం బాగా పెరిగిపోవడం ఒక ప్రధాన లక్షణంగా ఉందని ఎరిక్ హాబ్స్‌బామ్ వంటి ప్రముఖ చరిత్రకారులు వివరించారు. అదే మాదిరిగా మలిదశలో కూడా శ్రామిక ప్రజానీకపు పేదరికస్థాయి తీవ్రమౌతోంది. 1968 నాటి వేతనాల స్థాయితో పోల్చితే అంతకన్నా 2011లోని అమెరికన్ కార్మికుల వేతనాల స్థాయి తక్కువగా ఉందని జోసెఫ్ స్టిగ్‌లిట్జ్ బలంగా వాదించారు. 2011తో పోల్చితే ద్రవ్యోల్బణం ఇంకా ఎక్కువగా పెరిగిపోయింది. కాబట్టి ప్రస్తుత నిజ వేతనాల స్థాయి 2011 నాటికన్నా ఇంకా దిగజారిపోయిందని చెప్పవచ్చు. 1968తో పోల్చితే ఇప్పుడు అమెరికాలో నిరుద్యోగం ఇంకా ఎక్కువగా ఉంది. అందుచేత అప్పటికన్నా ఇప్పుడు అమెరికన్ కార్మికవర్గం మరింత పేదరికంలోకి దిగజారారని స్పష్ట మవుతోంది. ఐతే, అధికారిక గణాంకాలు ఈ వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకోవు. నిరుద్యోగం తీవ్రగా పెరుగుతున్న కారణంగా ఉత్పత్తి ప్రక్రియలో కార్మికుల భాగస్వామ్యం తగ్గుతోందన్న వాస్తవాన్ని వారు లెక్కలోకి తీసుకోరు. అమెరి కాలో ఉన్న మాదిరిగానే తక్కిన సంపన్న దేశాలలో కూడా శ్రామికవర్గం పరిస్థితి ఉంది. భారతదేశం, ఇతర మూడవ ప్రపంచదేశాల్లో ప్రజానీకం పొందుతున్న పౌష్టికాహారస్థాయి పడిపోయిందని స్పష్టమైన ఆధారాలు వెల్లడిస్తున్నాయి. తలసరి ఆహారధాన్యాల వినియోగం తగ్గిపోవడం చూస్తున్నాం. మాంసాహార వినియోగంలో మార్పులు వచ్చినందునే ఇలా కనిపిస్తోందని అధికార వర్గాలు సమర్థించుకుంటున్నాయి. కాని, కోళ్లు, పశువుల మేతకు వినియోగించే ఆహార ధాన్యాలను కూడా మానవ వినియోగం కిందనే లెక్కవేసి చూసినా, తలసరి ఆహారధాన్యాల వినియోగం తగ్గి పోయింది.అందుచేత నిస్సందేహంగా శ్రామిక ప్రజానీకపు పేదరిక స్థాయి మరింత దిగజారిపోయిందన్నది స్పష్టమవు తోంది. అంటే, శ్రామికవర్గం మీద, ప్రత్యేకించి పేద శ్రామిక ప్రజానీకం మీద పెట్టుబడిదారీ వ్యవస్థ సాగించే దౌర్జన్యం మరింత పెరిగిందన్నది నిర్వివాదం. ఈ మాదిరిగా శ్రామిక వర్గం మీద ఆర్థికంగా దౌర్జన్యం నిరాటంకంగా కొనసాగాలంటే ఆ శ్రామిక ప్రజా నీకపు రాజకీయ హక్కులను కట్టడి చేయడం తప్పనిసరి. అంటే ఆర్థిక దౌర్జన్యంతోబాటు శ్రామిక వర్గం మీద రాజ కీయ దౌర్జన్యం కూడా కొనసాగాలి. ఈ రాజకీయ దౌర్జన్యం నేడు నయా ఫాసిజం రూపాన్ని తీసుకుంది. అందుకే పెట్టుబడిదారీ ప్రపంచం మొత్తంగా నయా ఫాసిజం ముందుకొచ్చింది. అనేక దేశాల్లో ప్రభుత్వాలు ఇప్పుడు నయా ఫాసిస్టు నాయకుల చేతుల్లో ఉన్నాయి. అర్జెంటీనాలో మిలెరు, ఇటలీలో మెలొని, అమెరికాలో ట్రంప్, భారతదేశంలో మోడీ, హంగెరీలో ఆర్బన్, టర్కీలో ఎర్డొగాన్, ఇజ్రాయిల్‌లో నెతన్యాహు %-% ఇటువంటి నేతలే. ఇంకా పలుదేశాల్లో నయా ఫాసిస్టు నేతలు అధికారం చేజిక్కించుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. జర్మనీలోని ఎఎఫ్‌డి పార్టీ, ఫ్రాన్స్‌లో లీ పెన్ ఇటువంటివారిలో ఉన్నారు.

ఈ నయా ఫాసిస్టు శక్తులు తమ దాడిని నేరుగా కార్మికులమీద, కార్మిక సంఘాల మీద ఎక్కుపెడుతూ వారి ఉద్యమాలను అణగదొక్కడమే గాక, చట్టపరంగా కార్మికుల హక్కులను కూడా కుదించివేస్తున్నారు. మైనారిటీలుగా ఉండే కొంతమంది నిస్సహాయ సమూహాలపై 'వీళ్ళు మనవాళ్ళు కాదు' అన్న ముద్ర వేస్తూ వారి యెడల మెజారిటీ గా ఉండే కార్మికులలో శత్రుభావాన్ని రెచ్చగొడుతున్నారు. తద్వారా కార్మికుల నడుమ జరగవలసిన చర్చను పక్కదోవ పట్టిస్తున్నారు. దీని వలన శ్రామికవర్గం తమ దైనందిన, భౌతిక జీవితపు వాస్తవ సమస్యలమీద తగిన చర్చ చేయడం సాధ్యపడకుండా పోతోంది. అంతే గాక ఈ శ్రామిక వర్గం మత పరంగానో, వివిధ జాతుల పరంగానో చీలిపోయి, తమపై పెట్టుబడిదారీ వర్గం సాగించే దాడులను ప్రతిఘటించలేని నిస్సహాయ స్థితిలోకి పోతున్నది.

# రూ.49 వేల కోట్లు కావాలి..
# ప్రభుత్వానికి పంచాయతీ రాజ్ అధికారుల ప్రతిపాదనలు..!!






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్:ప్రజా స్వేచ్ఛ**
పంచాయతీ రాజ్ శాఖ 2025ు26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు రూపొందించింది. రూ.49.44 వేల కోట్లతో బడ్జెట్ తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది.గతేడాది కన్నా ఈసారి రూ.వెయ్యి కోట్లు అదనంగా బడ్జెట్ అంచనాలు పెట్టింది. ఈసారి బడ్జెట్ అంచనాల్లో అత్యధికంగా ఆపరేషన్, పథకాల నిర్వహణకు రూ.8,963.63 కోట్లు అవసరమవుతాయని అధికారులు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో తెలిపారు.ఇందులో వేతనాలు, రిపేర్లు, మౌలిక వసతులు, గ్రిడ్ కు రూ.1,841.7 కోట్లు, విద్యుత్ వినియోగ చార్జీలకు రూ.5,876.95 కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీకి చెల్లించాల్సిన వాటర్ చార్జీలు రూ.986.59 కోట్లు, మురుగునీటి శుద్ధి చార్జీలు రూ.1,98.81కోట్లు, రవాణా కోసం రూ.9.47 కోట్లు, వేసవిలో అమలు చేయాల్సిన పనుల కోసం రూ.50.7 కోట్లు కేటాయించాలని ప్రతిపాదనలు చేశారు.అలాగే.. రాష్ట్ర ప్రణాళిక కింద పథకాలకు రూ.1,504.36 కోట్లు, నాబార్డు-ఆర్ఐడీఎఫ్?కు రూ.124.36 కోట్లు, మిషన్ భగీరథ పథకానికి రూ.979.07 కోట్లు, -టీడీడబ్ల్యూఎస్సీఎల్ చెల్లింపులకు రూ.4,048.29 కోట్లు, వేతనాల జీతాల కోసం రూ.319.26 కోట్లను బడ్జెట్ అంచనాల్లో పొందుపర్చారు.

**-ఈసారి పెరిగిన అంచనాలు**
ఈ బడ్జెట్?లో ఎంపీపీ, జిల్లా పరిషత్ భవనాలకు నిధులు పెంచాలని ప్రభుత్వాన్ని పంచాయతీ రాజ్ శాఖ కోరింది. 2024-25 సంవత్సరంలో రూ.11.08 కోట్లు బడ్జెట్ పెడితే 2025-26 సంవత్సరానికి రూ.728 కోట్లు కేటాయించాలని బడ్జెట్?లో పొందుపర్చారు. అలాగే, వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్ల మరమ్మతులకు అంచనాలు పెంచారు. నిరుడు వీటి కోసం రూ.200 కోట్ల కోసం ప్రపోజల్స్ పంపగా.. ప్రస్తుతం రూ.500 కోట్లకు పంపారు. మహిళా స్వయం సహాయక గ్రూపు సభ్యులకు బీమా కోసం గతేడాది రూ.55.41 కోట్లు కేటాయించగా.. ఈ బడ్జెట్?లో 68.75 కోట్లు కావాలని ప్రభుత్వానికి అందజేసిన నివేదికలో పేర్కొన్నారు. ఈసారి పంచాయతీ ఎన్నికలు ఉండడంతో ప్రత్యేకంగా రూ.3.25 కోట్లు అవుతాయని అంచనాలు రూపొందించారు.

# నేడు రైతుల అకౌంట్లో పీఎం కిసాన్ డబ్బులు జమ..!!





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్:ప్రజా స్వేచ్ఛ**
దేశంలోని రైతులకు అదిరిపోయే శుభవార్త చెప్పింది మోడీ ప్రభుత్వం. కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులను ఇవాళ రైతుల అకౌంట్లో వేయనుంది ప్రధాని నరేంద్ర మోడీ సర్కార్.ఈ మేరకు అధికారిక ప్రకటన చేసింది. ఈ పథకంలో భాగంగా ఇప్పటికే 18 విడతల్లో డబ్బులు జమ చేసింది ప్రధాని మోడీ ప్రభుత్వం. అయితే ఇవాళ 19వ విడత డబ్బులను విడుదల చేయనుంది.బీహార్ రాష్ట్రంలో ఉన్న భాగల్పూర్ లో జరిగే ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటారు.ఈ సందర్భంగా పీఎం కిసాన్ నిధులను విడుదల చేస్తారు. దాదాపు 22 వేల కోట్లను 9.8 కోట్ల మంది రైతుల ఖాతాలలో జమ చేయనున్నారు ప్రధాని నరేంద్ర మోడీ. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశారు అధికారులు. పిఎం కిసాన్ పథకం కింద సంవత్సరానికి 6000 రూపాయలు రైతుల అకౌంట్లో వేస్తుంది మోడీ సర్కార్. మూడు విడతల్లో 2000 రూపాయల చొప్పున.. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి జమ చేస్తోంది. త్వరలోనే దీని పరిధి పదివేల రూపాయలకు కూడా పెంచబోతున్నారని వార్తలు వస్తున్నాయి.

# బస్టాండుకు పూర్వవైభవం తీసుకొస్తాను

**-ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్,ఫిబ్రవరి 24 ప్రజా స్వేచ్ఛ**
నారాయణఖేడ్ పట్టణంలోని మంగల్ పేట్ లో గల బస్టాండును సోమవారం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సందర్శించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, బస్టాండ్ లో ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని,మౌలిక సదుపాయాలతో పాటు బస్టాండ్ ఆవరణ మొత్తం శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. బస్టాండ్ కు పూర్వవైభవం తీసుకొని రావడానికి కృషి చేస్తాను అన్నారు. ఆయనతో పాటు మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్,ఆర్టీసీ సిబ్బంది దండు పాండు తదితరులు ఉన్నారు.

# మహాకుంభమేల మహాయాత్ర

**-ఎన్ టి పి సి శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి తరలివెళ్లి ప్రయాగ్రాజ్ లో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు.**



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 24,ప్రజా స్వేచ్ఛ**
ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్రాజ్లో జరుగుతున్న మహాకుంభమేళాలో ఎన్ టి పి సి నుండి అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి, శ్రీ వెంకటేశ్వస్వామి దేవాలయం నుండి ప్రధాన అర్చకులు శ్రీమాన్ శ్రీవాణమామలై రామాచార్యులు, పూజారి డింగరి జయేంద్ర సరస్వతి, భక్తులు సూదం వినయ్ కుమార్ గుప్త పాల్గొని పుణ్య స్నానాలు ఆచరించారు. సనాతన ధర్మాన్ని పాటిస్తూ హిందూ ధర్మాన్ని రక్షిస్తు హరహర మహాదేవ శంభో శంకర అంటూ గంగా, యమున, సరస్వతి నదుల కలయిక అయినా త్రివేణి సంగమ నదులను ఆరాదిస్తూ పవిత్ర స్నానాలు భక్తి శ్రద్ద లతో ఆచరించారు. మహా సంకల్పంతో పిత్రుదేవతలకు తిలా తర్పనాలు, పిండప్రదానాలు నిర్వహించి గంగా దేవికి హారతులు సమర్పించారు. కుంభమేళకు వచ్చిన నాగసాదువుల దగ్గర ఆశీర్వాదాం పొందారు. మహా కుంబమేళా లో ముక్కోటి దేవతలు అందరు కూడా ఏదో ఒక రూపంలో వచ్చి ఈ 48 రోజులు పవిత్ర త్రివేణి సంగమంలో ఉండి ప్రజలని ఆశీర్వదిస్తారని అన్నారు. మహాకుంభ మేళాలో పవిత్రమైన పుణ్యస్నానం చేయడమే కాకుండ శక్తి సామర్థ్యాలకు మేరకు దానధర్మాలు కూడా చేయాలి అని ఇక్కడి సాదువులు సూచించారు అని అన్నారు.

# పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్







**శేరిలింగంపల్లి ఫిబ్రవరి 24ప్రజా స్వేచ్ఛ**
ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సందర్శించారు. సోమవారం పాఠశాలలో ని ఏ1వన్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ల్యాబ్ ను జిల్లా విద్యాధికారి విజయ కుమారితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు సిలబస్ వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థులకు చదువు గొప్పతనం వివరించి,వారిలో ఆత్మస్థైర్యం నింపారు.కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధా పద్మజ, పిఎస్ హెడ్మాస్టర్ అనుసూయ, ఏ ఎం ఓ రవీందర్ రాజు,ఏఏపిసి స్కూల్ చైర్మన్ దుర్గాభవాని, ఉపాధ్యాయులు మోహన్ రావు,సీతాలక్ష్మి,సిద్దయ్య, విటల్ గౌడ్,శ్రీనివాస్, కిరణ్మయి, విజయలక్ష్మి, సుధారాణి,గోవిందు,గొడుగు శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



**వలిగొండ ఫిబ్రవరి 24,ప్రజా స్వేచ్ఛ**
వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన పోలేపాక ఎట్టయ్య అనారోగ్యంతో మరణించడంతో సోమవారం క్రీస్తు శేషులు తుమ్మల నరసయ్య సేవా సమితి ఆధ్వర్యంలో ఎట్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తుమ్మల నరసయ్య సేవా సమితి గౌరవాధ్యక్షులు బండారు నరసింహారెడ్డి,అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాస్,ఆవుల సత్యనారాయణ,తుమ్మల సంతోష్,మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి,సేవా సమితి కార్యదర్శి పిట్టల సుధాకర్,ఆవుల అంజయ్య,సుక్క రామచంద్రయ్య,సుంకి ఆనంద్,నరసింహ,బోగారం ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జిల్లా వక్ఫ్ పరిరక్షణ మరియు సమన్వాయ కమిటీ సభ్యుడుగా నియమితుల్కైన మొమిన్ రోషన్ జమీర్, అడ్వకేట్.


PROCEEDING OF THE DISTRICT COLLECTOR HYDERABAD
PRESENT: Sri.Anudeep Durishetty, IAS

Procdgs.No.F/831/DMWO-HYD/2016 Dated:- 24 .02.2025

Sub:-DMWO-Hyderabad District-Constitution of District Waqf Protection and Co-Ordination Committee to strengthen and enforce the existing arrangements to protect wakf lands in the District.

Ref:-1.G.O.Ms.No.03, MW(ESTT.I) Dept., dated:-19.02.2016.
2.District Collector Hyderabad Procdgs.No.831/A/DMWO/HYD/2016 Dated:-25.06.2022.
3.Sri.Ponnam Prabhakar, Hon'ble Minister for Transport, BC Welfare, Government of Telangana Lr.No.71/M(T&BCW)/GV/2025, dt:-05.02.2025.
&&&

The Government vide G.O.Ms.No.03, MW(ESTT.I) Dept., dt:-19.02.2016 has Constituted Committee members consisting of District Waqf Protection & Co-ordination Committee vide reference 1st cited.

The Hon'ble Minister Sri.Ponnam Prabhakar for Transport, BC Welfare Government of Telangana vide reference 3rd cited has recommended to appoint the following (3) members as representatives from NGO's working for Minorities .

1. Mr.Momin Roshan Zameer, Advocate,
2. Mr.Mohammed Mumtaz ,Advocate
3. Ms.Noor Sameena.

Therefore, the District waqf protection & Co-Ordination Committee of Hyderabad District is formed with the inclusion of three NGOs groups is as follows:

| 1. | District Collector | Chair person |
|---|---|---|
| 2 | Commissioner of police, Hyderabad | Member |
| 3 | Additional Collector [Rev] | Member |
| 4 | District Revenue Officer | Member |
| 5 | Sub-Collector /RDO(Head Quarters) | Member |
| 6 | Municipal Commissioner, Head Quarters | Member |
| 7 | District Minorities Welfare Officer, Hyderabad | Member/Convenor |
| 8 | Deputy Director(S&LR) | Member |
| 9 | District Registrar, Red hills | Member |


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్:ప్రజా స్వేచ్ఛ
మొమిన్ రోషన్ జమీర్, అడ్వకేట్, హైదరాబాద్ జిల్లా వక్ఫ్ పరిరక్షణ మరియు సమన్వయ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు
జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి (DMWO) 2025 ఫిబ్రవరి 24న అధికారిక ప్రకటన విడుదల చేసి, మొమిన్ రోషన్ జమీర్, అడ్వకేట్ ను హైదరాబాద్ జిల్లా వక్ఫ్ పరిరక్షణ మరియు సమన్వ య కమిటీ సభ్యుడిగా నియమించారు.ఈ సందర్భంగా, మొమిన్ రోషన్ జమీర్ గారు తన గుండెల నుంచి వెలువడిన కృతజ్ఞతాభావాన్ని శ్రీ పొన్నం ప్రభాకర్ గారు, గౌరవనీయులు, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి & హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి, మరియు శ్రీ పొన్నం అశోక్ గౌడ్ గారు, లీగల్ సెల్ – TPCC చైర్మన్ వారికి తెలియజేశారు. తనపై నమ్మకాన్ని ఉంచినందుకు మరియు మద్దతునందించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.తాను తన బాధ్యతలను నిబద్ధత, అంకితభావం మరియు నైతికతతో నిర్వర్తిస్తానని ప్రతిజ్ఞ చేశారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షించడం, అనధికార ఆక్రమణలను అరికట్టడం మరియు వాటిని చట్టబద్ధంగా ఉపయోగించేందుకు ప్రభుత్వ అధికారులు, న్యాయ వ్యవస్థతో సమన్వయం చేసుకోవడం తన ప్రధాన లక్ష్యమని తెలియజేశారు.చరిత్ర, సంస్కృతి, మతపరంగా గణనీయమైన విలువ కలిగిన వక్ఫ్ ఆస్తులను రక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ చర్యలు సమాజ ప్రయోజనం మరియు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రతి మహిళ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి.

**– వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి ,24 ఫిబ్రవరి, ప్రజా స్వేచ్ఛ
: ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకు తప్పనిసరిగా,బాధ్యతగా డబ్బును పొదుపు చేసి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ఆర్బీఐ వారి వారోత్సవాల్లో భాగంగా ఆర్థిక క్రమశిక్షణ వారోత్సవాలను నిర్వస్తున్నారు.ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు.ఈ వారోత్సవాలు ఈ నెల 24 నుంచి 28 వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత, మహిళా శ్రేయస్సు కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆర్థిక క్రమశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ప్రథమ బాధ్యతగా గుర్తించాలని కోరారు.

# కిడ్నీ సమస్యలను గుర్తించడం ఎలా




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్:ప్రజా స్వేచ్ఛ
దయచేసి ఈ భాగాన్ని చదవండి. కేవలం 2 నిమిషాలు పడుతుంది.
USA లోని మెడికల్ ఆఫీసర్లు ప్రతి ఒక్కరికీ సహాయం చేయడానికి దీన్ని పంపారు. దయచేసి చదవండి మరియు మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోండి – డా. ఓకేరే.
యువత కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రేటు ఆందోళనకరంగా ఉంది. నేను మాకు సహాయపడే పోస్ట్‌ను భాగస్వామ్యం చేస్తున్నాను.

**దయచేసి క్రింద చదవండి:**

**ముఖ్యమైనది – కిడ్నీ ఉత్తమమైనదానికి అర్హమైనది.**

కేవలం రెండు (2) రోజుల క్రితం, కిడ్నీ వ్యాధి కారణంగా నైజీరియన్ నటుడు మరణించారనే వార్త మనందరికీ అందింది.
అలాగే మా ప్రజాపనుల మంత్రి, గౌరవనీయులైన టెకో సరస్సు ప్రస్తుతం కిడ్నీ సమస్యలతో లైఫ్ సపోర్టుపై ఆసుపత్రిలో ఉన్నారు. ఈ కిడ్నీ వ్యాధిని ఎలా నివారించాలో నేను మీకు చెప్పాలనుకుంటున్నాను.

**కిడ్నీ వ్యాధికి సంబంధించిన టాప్ 6 కారణాలు ఇక్కడ ఉన్నాయి:**

1. టాయిలెట్‌కి వెళ్లడం ఆలస్యం. మీ మూత్రాన్ని మీ మూత్రాశయంలో ఎక్కువసేపు ఉంచడం ఒక చెడ్డ ఆలోచన. పూర్తి మూత్రాశయం మూత్రాశయానికి హాని కలిగించవచ్చు. మూత్రాశయంలో ఉండే మూత్రం బ్యాక్టీరియాను త్వరగా గుణిస్తుంది. మూత్రం తిరిగి మూత్రనాళం మరియు మూత్రపిండాలకు తిరిగి వచ్చినప్పుడు, విషపూరిత పదార్థాలు మూత్రపిండాల ఇన్ఫెక్షన్లు, తరువాత మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు, ఆపై నెఫ్రైటిస్ మరియు యురేమియాకు దారితీస్తాయి. ప్రకృతి పిలిచినప్పుడు – వీలైనంత త్వరగా చేయండి.

2. ఉప్పు ఎక్కువగా తినరాదు. మీరు రోజుకు 5.8 గ్రాముల ఉప్పు కంటే ఎక్కువ తినకూడదు.

3. మాంసం ఎక్కువగా తినడం. మీ ఆహారంలో అధిక ప్రోటీన్ మీ మూత్రపిండాలకు హానికరం. ప్రోటీన్ జీర్ణక్రియ అమ్మోనియాను ఉత్పత్తి చేస్తుంది – ఇది మీ మూత్రపిండాలకు చాలా వినాశకరమైన టాక్సిన్. ఎక్కువ మాంసం కిడ్నీ దెబ్బతినడంతో సమానం.

4. కెఫీన్ ఎక్కువగా తాగడం. కెఫిన్ అనేక సోడాలు మరియు శీతల పానీయాలలో ఒక భాగం. ఇది మీ రక్తపోటును పెంచుతుంది మరియు మీ మూత్రపిండాలు బాధపడటం ప్రారంభిస్తాయి. కాబట్టి మీరు రోజూ తాగే కోక్ మొత్తాన్ని బాగా తగ్గించుకోవాలి.

5. నీరు త్రాగకపోవడం. మన కిడ్నీలు వాటి పనితీరును చక్కగా నిర్వహించడానికి సరిగ్గా హైడ్రేట్ చేయబడాలి. మనం తగినంతగా తాగకపోతే, టాక్సిన్స్ రక్తంలో పేరుకుపోవడం ప్రారంభించవచ్చు, ఎందుకంటే వాటిని మూత్రపిండాల ద్వారా హరించడానికి తగినంత ద్రవం లేదు. రోజూ 10 గ్లాసుల కంటే ఎక్కువ నీరు త్రాగాలి. మీరు మద్యపానం చేస్తున్నారో లేదో తనిఖీ చేయడానికి సులభమైన మార్గం ఉంది

**తగినంత నీరు: మీ మూత్రం యొక్క రంగును చూడండి తేలికైన రంగు, మంచిది.**

6. ఆలస్యంగా చికిత్స . మీ ఆరోగ్య సమస్యలన్నింటికీ సరిగ్గా చికిత్స చేయండి మరియు మీ ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. మనవంతు సహాయం చేద్దాం...ఈ సంవత్సరం దేవుడు మిమ్మల్ని మరియు మీ కుటుంబాన్ని ప్రతి వ్యాధి నుండి కాపాడతాడు.

3) ఈ టాబ్లెట్‌లను నివారించండి, అవి చాలా ప్రమాదకరమైనవి:
-విక్స్ యాక్షన్-500
-కోల్డరిన్
-కోసోమ్
-నిములిడ్
-Cetrizet-D
అవి ఫినైల్ ప్రొపనాల్-అమైడ్, PPA కలిగి ఉంటాయి
స్ట్రోక్స్‌కు కారణమవుతుంది & USA లో నిషేధించబడ్డాయి.
దయచేసి, తొలగించే ముందు, పాస్ చేయడం ద్వారా మీ స్నేహితులకు సహాయం చేయండి..! ఇది ఎవరికైనా సహాయపడవచ్చు. వీలైనంత ఎక్కువ మందికి పంపండి.
వాట్సాప్ ఉచితం, ప్లీజ్..దయచేసి దీన్ని చదివి ఫార్వార్డ్ చేయండి.
సిల్వర్ నైట్రో ఆక్సైడ్ వల్ల మానవులలో కొత్త క్యాన్సర్ వస్తుందని యునైటెడ్ స్టేట్స్ వైద్యులు కనుగొన్నారు.
మీరు రీఛార్జ్ కార్డ్‌లను కొనుగోలు చేసినప్పుడల్లా, మీ గోళ్లతో స్క్రాచ్ చేయకండి, ఎందుకంటే ఇందులో సిల్వర్ నైట్రో ఆక్సైడ్ కోటింగ్ ఉంటుంది మరియు చర్మ క్యాన్సర్‌కు కారణం కావచ్చు.
ఈ సందేశాన్ని మీ ప్రియమైన వారితో పంచుకోండి.

**ముఖ్యమైన ఆరోగ్య చిట్కాలు:**

1. ఎడమ చెవితో ఫోన్ కాల్‌లకు సమాధానం ఇవ్వండి.
2. మీ మందులను చల్లటి నీటితో తీసుకోకండి....
3. సాయంత్రం 5 గంటల తర్వాత భారీ భోజనం చేయవద్దు.
4. ఉదయం ఎక్కువ నీరు, రాత్రి తక్కువ నీరు త్రాగాలి.
5. ఉత్తమ నిద్ర సమయం రాత్రి 10 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు.
6. ఔషధం తీసుకున్న వెంటనే లేదా భోజనం చేసిన వెంటనే పడుకోకండి.
7. ఫోన్ బ్యాటరీ చివరి బార్ నుండి తక్కువగా ఉన్నప్పుడు, ఫోన్‌కి సమాధానం ఇవ్వవద్దు, ఎందుకంటే రేడియేషన్ 1000 రెట్లు బలంగా ఉంటుంది.


మీరు కేర్ తీసుకొనే వ్యక్తులకు దీన్ని ఫార్వార్డ్ చేయగలరా?
నేను ఇప్పుడే చేసాను.
దయకు ఖర్చు లేదు కానీ జ్ఞానమే శక్తి...
దయచేసి మీ స్నేహితులందరికీ పంపండి!

**గమనిక:**

-ఈ సందేశాన్ని సేవ్ చేయవద్దు, ఇతర సమూహాలకు ఇప్పుడే పంపండి.
-ఇది మీ మరియు ఇతరుల మేలు కోసం, ఎవరికైనా ఉపశమనాన్ని అందించడం ఎల్లప్పుడూ బహుమతిగా ఉంటుంది.

# సొల్లు మాటలు వద్దు.. ఆధారాలతో చూపించండి

నిజామాబాద్, ఫిబ్రవరి 24:ప్రజా స్వేచ్ఛ
నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిగా ఉంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పర్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరిస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని.. బీఆర్ఎస్ నాయకులు ఏ అభ్యర్థికి ఓటు వేయాలని చెబుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపించవద్దని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిలబడని బీఆర్ఎస్ రాజకీయ పార్టీఏ కాదన్నారు. పోటీకి నిలబడని వారు కాంగ్రెస్‌ను ఎలా ప్రశ్నిస్తారని నిలదీశారు. తమకు పరిపాలించే అవకాశం తక్కువగా వచ్చిందని.. అయినా 55,163 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకొచ్చారు.స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్ వన్ పోస్టు ఇచ్చామన్నారు. వరంగల్‌కు చెందిన దీప్తికి గ్రూప్ 2 ఉద్యోగం ఇచ్చినట్లు చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను ముప్పుతిప్పలు పెట్టారని.. పదేళ్ల పాటు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిప్పారని విమర్శించారు. "నేను చెప్పింది నిజమైతేనే మాకు ఓటు వేయండి" అని కోరారు. నిజామాబాద్ రైతులు పంజాబ్ రైతులతో పోటీపడి పంటలు పండిస్తారన్నారు. రైతు రుణమాఫీ చేశామని.. రైతు భరోసా ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ సర్కారు చేసిన అప్పుకు ఇంత వరకు 75 వేల కోట్ల వడ్డీ కట్టామన్నారు. తాను సీఎం అయ్యాక ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీనెల ఒకటో తేదీన జీతం ఇస్తున్నామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ 8 వేల కోట్లు బకాయి పెట్టారని.. రాబోయే రోజుల్లో నెలకు వెయ్యి కోట్ల చొప్పున చెల్లిస్తామని ప్రకటించారు. "బండి సంజయ్ బడా బీసీ అంటున్నాడు. మీరు పదేళ్లలో కులగణన ఎందుకు చేయలేదు. మీకోసం లెక్కలు తేల్చి నేను కొట్లాడుతున్నా. బలహీన వర్గాల లెక్కలు తప్పైతే ఆధారాలతో చూపండి. సొల్లు మాటలు వద్దు.



గుజరాత్‌లో 29 కులాల ముస్లింలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. మాదిగ ఉప కులాల వర్గీకరణ చేసి చట్టసభల్లో ఆమోదించాం. మోదీ, కృష్ణ మాదిగను కౌగిలించుకున్నాడు కానీ వర్గీకరణ చేయలేదు. జర్నలిస్టుల సమస్యలు పట్టించుకుని పరిష్కరిస్తున్నాం. టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అరెస్ట్ కాకుండా అడ్డుకుంటుంది బండి సంజయ్, కిషన్ రెడ్డి. ఈ కార్ రేసులో కేటీఆర్‌ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుంచి రప్పిస్తారు. బండి సంజయ్ శాఖ పనే కదా ఇది. వారు రాగానే బొక్కలో వేస్తాం. వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. కాగితాలు ఇచ్చి డ్రామాలు చేస్తున్నారు. ఉన్న ఎన్నికల్లో అభ్యర్థిని పెట్టలేని బోడి పార్టీ ఉప ఎన్నికల్లో తడాఖా చూపిస్తారట. హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా కేంద్రంలో కిషన్ రెడ్డి ఒత్తిడి తెచ్చారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నారు.


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

మాకు క్రెడిట్ వస్తదని తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. పట్టభద్రులు అండగా నిలబడండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు..

# బిజినెస్

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. 857 పాయింట్లు పతనమైన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం కొనసాగుతున్నది. వరుసగా ఐదోరోజు సోమవారం నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రతికూల పవనాలు, ట్రంప్ హెచ్చరికతో మార్కెట్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఫిబ్రవరిలో యూఎస్ వినియోగదారుల సెంటిమెంట్ 15 నెలల కనిష్ఠానికి పడిపోయింది. డొనాల్డ్ ట్రంప్ సుంకాల ప్రణాళికలపై ఆందోళనల మధ్య ద్రవ్యోల్బణ భయాలు పెరిగాయి. ఈ ప్రభావం భారత్‌పై సైతం పడుతున్నది. గత సెషన్‌తో పోలిస్తే సోమవారం సెన్సెక్స్ 74,893.45 పాయింట్ల నష్టాల్లో మొదలయ్యాయి. మళ్లీ ఏ దశలోనూ కోలుకోలేదు. ఒక దశలో 74,387.44 పాయింట్ల కనిష్ఠానికి పతనమైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 74,907.04 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 856.66 పాయింట్ల నష్టంతో.. 74,454.41 వద్ద ముగిశాయి. నిఫ్టీ 243.40 పాయింట్లు పతనమై.. 22,552.50 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1126 షేర్లు లాభపడ్డాయి. 2,526 షేర్లు పతనమయ్యాయి. విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టాటా స్టీల్ భారీగా నష్టపోయాయి. ఎంఅండ్ఎం, ఐషర్ మోటార్స్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హీరో మోటోకార్ప్, కోటక్ మహీంద్రా బ్యాంక్ లాభపడ్డాయి. ఆటో, ఫార్మా, ఎఫ్ఎంసీజీ మినహా, అన్ని ఇతర రంగాల సూచీలు ఐటీ, మెటల్, టెలికాం సూచీలు 2 శాతం క్షీణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు తగ్గాయి.

## బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.



బంగారం ధరలు గత రెండ్రోజులుగా స్థిరంగా కొనసాగుతున్నాయి. కొన్ని నెలలుగా పెరుగుతూ వస్తున్నా ఆది, సోమవారాల్లో స్వల్ప తేడాలు మాత్రమే కనిపించాయి. గతేడాదితో పోలిస్తే పసిడి రేటు మరింత పెరిగింది. రానున్న రోజుల్లో గోల్డ్ ధర రూ.90 వేలకు చేరే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్, ఇతర పరిస్థితులు బంగారం ధరలను ప్రభావితం చేస్తుంటాయి. అయితే రోజురోజుకూ రేట్లు ఆకాశాన్ని అంటుతుండడంతో పసిడి ప్రియులకు అది మింగుడు పడడం లేదు. శుభకార్యాలు, ఇతర వేడుకలకు గోల్డ్ కొనాలని భావించినా ఆచితూచి అడుగు వేస్తున్నారు.
సోమవారం (24-02-2025) ఉదయం 06:30 గంటల సమయానికి ప్రకారం.. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.78,769 ఉండగా.. 24 క్యారెట్ల తులం పసిడి ధర రూ.85,930గా ఉంది. ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.78,907 కాగా.. 24 క్యారెట్ల తులం పసిడి ధర రూ.86,080గా ఉంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.79,035కు చేరుకోగా.. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.86,220 వద్ద కొనసాగుతోంది. ఇక, వెండి విషయానికి వస్తే ఢిల్లీలో కిలో వెండి ధర రూ.96,290గా ఉంది. ఆర్థిక రాజధాని ముంబైలో కేజీ వెండి రూ.96,460కు చేరింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో రూ. 96,610గా ఉంది.

**ప్రధాన నగరాల్లో బంగారం (22, 24 క్యారెట్ల) ధరలు ఇవే..**

చెన్నై- రూ.79,136, రూ.86,330
పుణె- రూ.78,907 రూ.86,080
భోపాల్- రూ.78,989, రూ.86,170
ముంబై- రూ.78,907, రూ.86,080
భువనేశ్వర్- రూ.78,925, రూ.86,100
కోయంబత్తూర్- రూ.79,136, రూ.86,330
జైపూర్- రూ.78,898, రూ.86,070
దిస్పూర్- రూ.79,072, రూ.86,260
బెంగళూరు- రూ.78,971, రూ.86,150
కోల్‌కతా- రూ.78,806, రూ.85,970

## బంధన్ ఎంఎఫ్ నుంచి కొత్త ఫండ్

హైదరాబాద్:
బంధన్ మ్యూచువల్ పండ్ కొత్తగా బంధన్ క్రిసిల్-ఐబీఎక్స్ 10:90 గిల్ట్ ప్లస్ ఎస్‌డిఎల్ ఇండెక్స్-డిసెంబర్ 2029 ఫండ్‌ను ఆవిష్కరించింది. ఇది ఫిబ్రవరి 25న తెరుబడుతుందని ఆ సంస్థ తెలిపింది. ఇందులోని నిధులను 90 శాతం రాష్ట్ర ప్రభుత్వ రుణాలకు, 10 శాతం ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడిగా పెట్టనున్నట్లు వెల్లడించింది. ఈ ఎన్‌ఎఫ్‌ఒను మార్చి 05న మూసివేయనున్నట్లు పేర్కొందీా

## పాక్‌కు సెమీస్ అవకాశాలు సంక్లిష్టం



గ్రూప్ ఎ పాయింట్ల పట్టికలో అట్టడుగున పాకిస్తాన్ నిజంగానే పాకిస్తాన్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుంచి నిష్క్రమించాల్సిందేనా లేదా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. న్యూజిలాండ్, ఇండియాపై వరుస పరాజయాలతో పాక్ పరిస్థితి ఘోరంగా మారింది. అయితే కొన్ని సమీకరణాలు వర్కవుట్ అయితే పాకి సెమీస్ అవకాశాలు ఇంకా మిగిలి ఉంటాయంటున్నారు క్రీడా పండితులు. న్యూజిలాండ్, ఇండియాపై వరుస పరాజయాలతో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గ్రూప్ ఎ పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న పాకిస్తాన్ టోర్నీ నుంచి అవుట్ అనే వార్తలు వస్తున్నాయి. అటు మహీంద్ర సింగ్ ధోనీ సైతం అదే మాట చెబుతున్నాడు. న్యూజిలాండ్ ఒక మ్యాచ్ గెలిచి 2 పాయింట్లతో ఉంటే బంగ్లాదేశ్ ఒక మ్యాచ్ ఓడి సున్నా పాయింట్లతో ఉంది. అయితే న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌లకు ఇంకా రెండేసి మ్యాచ్‌లు ఉన్నాయి. పాకిస్తాన్, ఇండియాలకు ఒకే మ్యాచ్ మిగిలి ఉంది. అందుకే అత్యధిక విశ్లేషకులకు పాక్ సెమీస్ అవకాశాలు లేవని, టోర్నీ నుంచి అవుట్ అని అంటున్నారు. అయితే పాకిస్తాన్‌కు ఇంకా సెమీస్ అవకాశాలు మిగిలి ఉన్నాయని, అది పూర్తిగా ఇతర జట్ల జయాపజయాలు, రన్ రేట్ బట్టి ఉంటుందని చెబుతున్నారు. వాస్తవం కూడా అదే. పాకిస్తాన్‌కు ఇంకా సెమీస్ అవకాశాలు పూర్తిగా మూసుకుపోలేదు. కొన్ని సమీకరణాలు సాధ్యమైతే పాక్ సెమీస్ చేరుకోవచ్చు. 1. ఫిబ్రవరి 24 ఇవాళ న్యూజిలాండ్‌పై బంగ్లాదేశ్ విజయం సాధించాలి . 2. ఫిబ్రవరి 27 బంగ్లాదేశ్‌పై పాకిస్తాన్ భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది. 3. మార్చ్ 2 ఆదివారం న్యూజిలాండ్‌పై ఇండియా భారీ తేడా విజయం సాధించాలి. ఇలా జరిగితే ఇండియా 6 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంటుంది. మిగిలిన మూడు జట్లు రెండేసి పాయింట్లతో మిగులుతాయి. అప్పుడు ఏ జట్టుకు రన్‌రేట్ ఎక్కువగా ఆ జట్టు రెండో స్థానంలో నిలిచి ఇండియాతో పాటు సెమీస్ చేరుతుంది. అయితే న్యూజిలాండ్‌పై బంగ్లాదేశ్, ఇండియాలు గెలవడం, బంగ్లాదేశ్‌పై పాకిస్తాన్ భారీ తేడాతో విజయం తప్పనిసరి. అప్పుడే పాకిస్తాన్‌కు సెమీస్ అవకాశాలు తెర్చుకుని ఉంటాయి. అయితే పైన చెప్పిన సమీకరణాల్లో బంగ్లాదేశ్‌పై పాకిస్తాన్, కివీస్‌పై ఇండియా గెలిచే అవకాశాలు ఉన్నా న్యూజిలాండ్‌పై బంగ్లాదేశ్ విజయం దాదాపుగా అసాధ్యం. ఇది జరగాలంటే మేజిక్ జరగాల్సిందే. న్యూజిలాండ్ గెలిస్తే మాత్రం ఏ సమీకరణాలు పనిచేయవు. పాకిస్తాన్ టోర్నీ నుంచి నిష్క్రమించే తొలి దేశం అవుతుంది.


## పాండ్యా వాచ్ ఖరీదు రూ.7 కోట్లు



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఫిబ్రవరి 23న దుబాయ్‌లో భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత స్టార్ ఆటగాడు హార్దిక్ పాండ్యా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 8 ఓవర్లలో 31 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్ సందర్భంగా, హార్దిక్ ఒక ప్రత్యేకమైన, ఖరీదైన వాచ్ ధరించి కనిపించాడు. దానికి సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఈ గడియారం ఖరీదు కోట్లలో ఉంటుందని చెబుతున్నారు. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా పాకిస్తాన్‌తో ధరించిన వాచ్ రిచర్డ్ మిల్లె రాసిన రాఫెల్ నాదల్ స్కెలిటన్ డయల్ ఎడిషన్. మీడియా నివేదికల ప్రకారం, ఈ గడియారం ధర భారతీయ రూపాయలలో దాదాపు రూ.7 కోట్లు. హార్దిక్ పాండ్యా ఇంత ఖరీదైన వాచ్ ధరించడం ఇదే మొదటిసారి కాదు. మ్యాచ్ సమయంలో హార్దిక్ ఈ వాచ్ ధరించి కనిపించగానే, అభిమానులు దాని ధర తెలుసుకోవాలని ఆసక్తిగా చూశారు. హార్దిక్ పాండ్యా తన విలాసవంతమైన జీవనశైలికి, ఖరీదైన గడియారాల పట్ల మక్కువ చూపిస్తాడని తెలిసిందే. ఇది కాకుండా, హార్దిక్ పాండ్యా దగ్గర చాలా లగ్జరీ వాచీలు కూడా ఉన్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో, పాకిస్తాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. పాక్ జట్టు ప్రారంభం చాలా సాధారణంగా ఉంది. రిజ్వాన్, సౌద్ షకీల్ భాగస్వామ్యం పాకిస్తాన్‌ను 200 దాటించింది. భారత బౌలర్లు అద్భుతంగా రాణించి మొత్తం పాకిస్తాన్ జట్టును 241 పరుగులకే ఆలౌట్ చేశారు.

# స్పోర్ట్స్

## ఇండియా-పాక్ ఫ్యాన్స్ హృదయాలను కొల్లగొట్టిన సుందరి?



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఆదివారం(ఫిబ్రవరి 23) దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో భారత్, పాకిస్థాన్ మధ్య కీలక మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ కోసం అభిమానుల్లో చాలా ఉత్సాహం నెలకొంది. రెండు జట్ల మధ్య హెూరాహెూరీ పోరు జరుగుతుందని అభిమానులు ఆశించారు. కానీ రోహిత్ శర్మ కెప్టెన్సీలోని భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్ ను సునాయాసంగా ఓడించింది. ఈ మ్యాచ్ లో టీమిండియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ కోసం రెండు దేశాల అభిమానులు తమ జట్టుకు మద్దతు ఇవ్వడానికి దుబాయ్ వచ్చారు. మ్యాచ్ సమయంలో స్టేడియంలో చాలా మంది ప్రముఖులు కూడా కనిపించారు. మ్యాచ్ సమయంలో ఓ అందమైన మిస్టరీ గర్ల్ కూడా కనిపించింది. ఆమె అందం అందరినీ వెర్రివాళ్లను చేసింది. ఆ అందమైన అమ్మాయి ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో వైరల్ అవుతోంది. చాలా మంది ఆ అమ్మాయి ఎవరో అని ఆరా తీస్తున్నారు. కొంత మంది నెటిజన్లు ఆమె పాకిస్థానీ అని అనుకుంటున్నారు. మరికొందరు ఆమె భారతీయురాలు అని అంటున్నారు. ఇప్పటివరకు ఆ మిస్టరీ అమ్మాయి ఎవరు అనేది ఇంకా తెలియరాలేదు. కానీ ఇండియా-పాకిస్థాన్ మ్యాచ్ తర్వాత మాత్రం ఆమెకు అభిమానుల సంఖ్య మాత్రం కచ్చితంగా పెరిగిందనేది మాత్రం వాస్తవం. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ భారత్ కు 242 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్ష్య ఛేదనలో విరాట్ కోహ్లీ తనను చేజ్ మాస్టర్ అని ఎందుకు పిలుస్తారో మరోసారి నిరూపించాడు. విరాట్ కోహ్లీ బ్యాటింగ్ కు వచ్చేసరికి భారత్ స్కోరు ఒక వికెట్ కోల్పోయి 31 పరుగులు చేసింది. ఆ తర్వాత కోహ్లీ తన ఇన్నింగ్స్ ను ప్రారంభించి.. సెంచరీతో భారత్ గెలిచిన తర్వాతే డ్రెస్సింగ్ రూమ్ కు తిరిగి వచ్చాడు. కోహ్లీ 111 బంతులలో తన అజేయ సెంచరీని సాధించాడు. కోహ్లీకి ఇది వన్డే కెరీర్ లో 51వ సెంచరీ కాగా.. అంతర్జాతీయ కెరీర్ లో 82వ సెంచరీ. ఈ సెంచరీతో కోహ్లీ అనేక రికార్డులు సృష్టించాడు.




# కోర మీసాలతో హరిహరవీరమల్లు..

**–కలర్‌ఫుల్‌గా పవన్ కల్యాణ్, నిధి అగర్వాల్ కొల్లగొట్టినాదిరో లిరికల్ సాంగ్**

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం హరిహరవీరమల్లు . జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా వస్తుంది. హరిహరవీరమల్లు పార్ట్–1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక్కో పాటను విడుదల చేస్తూ అభిమానుల్లో జోష్ నింపుతున్నారు. ఇప్పటికే ఫస్ట్ సింగిల్ వినాలి.. వీరమల్లు మాట వినాలి ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ లాంచ్ చేయగా మంచి స్పందన వస్తోంది. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ కొల్లగొట్టినాదిరో లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. నిధి అగర్వాల్, పవన్ కల్యాణ్, అనసూయ క్రేజీ కాంబోలో కంపోజ్ చేసిన ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలుస్తుందని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. చంద్రబోస్ రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజిషన్‌లో మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల పాడారు. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ యాక్టర్, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మిస్తున్నారు

# వారే నా బెస్ట్ హీరోయిన్స్ :సమంత



ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో బెస్ట్ హీరోయిన్ ఎవరో సమంత తెలిపారు. పార్వతీ తిరువోతు (ఉల్లొళుక్కు), సాయి పల్లవి (అమరన్), నజ్రియా (సూక్ష్మదర్శిని), అలియా భట్ (జిగ్రా), అనన్య పాండే (సీటీఆర్ఎల్), దివ్య ప్రభ (ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్). వీరంతా రాక్‌స్టార్స్. ఇంకెవరినైనా మర్చిపోయి ఉంటే మరో వీడియో చేసి చెబుతా అని సరదాగా సంభాషించారు. "నెగెటివ్ ఆలోచనలను అధిగమించడానికి ప్రత్యేకంగా చేసేదేమీ లేదని, రెగ్యులర్‌గా చేసే మెడిటేషన్ తదితర వాటి వల్ల నెగెటివిటీ దూరం అవుతుందనుకుంటున్నా" అని తెలిపారు. ఇటీవల కొన్ని రోజులు ఫోన్‌కు దూరంగా ఉన్నా. మొబైల్ లేకపోవడంతో మరో ప్రపంచంలో ఉన్నట్టు అనిపించింది. దానికి ఎంతగా అడిక్ట్ అయ్యామో అర్థమైంది" అని సమంత అన్నారు. ప్రస్తుతం సమంత 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహిస్తున్నారు. తన నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌లో 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని గత సంవత్సరం ప్రకటించారు. ఇప్పటిదాకా దానిపై మరో అప్‌డేట్ రాలేదు.



# ఇలాంటి అవకాశాలు ఒక్కసారే వస్తాయి

## – తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ఒకానొక సమయంలో టాలీవుడ్‌ను ఏలింది. వరుసగా సినిమాలు చేసి మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ అమ్మడు. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. తమన్నా ప్రస్తుతం తెలుగులో సినిమాలు తగ్గించింది. హిందీ మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది ఈ చిన్నది. తెలుగులో చివరిగా చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో చేసింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇదిలా ఉంటే తమన్నా త్వరలోనే పెళ్లి పీటలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో రిలేషన్ లో ఉంది ఈ బ్యూటీ. ఇటీవల స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుందో. రీసెంట్ గా విడుదలైన 'స్త్రీ 2' చిత్రంలో తమన్నా స్పెషల్ సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఓ వైపు సినిమాలు ,ఆరో వైపు స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. ప్రస్తుతం తెలుగులో ఓదెల అనే సినిమా చేస్తుంది. తాజాగా తమన్నా చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. జీవితంలో ఒక్కసారే ఇలాంటి సినిమాల్లో నటించే అవకాశం వస్తుంది. కాశీలో ఈ చిత్రం ప్రారంభించిన నాటి నుంచి ఇందులో మ్యాజిక్ ఉందనే భావన కలిగింది. మేము ఏదైతే మ్యాజిక్ ఫీలయ్యామో ఆడియన్స్ కూడా అదే ఫీలవుతారని ఆశిస్తున్నా అని తమన్నా తెలిపింది.



# రాజాసాబ్‌లో నా పాత్ర ఎంతో స్పెషల్

**ప్రభాష్‌కు నేను పెద్ద ఫ్యాన్ : మాళవిక మోహనన్**

కొత్త పరిశ్రమ, కొత్త భాష అనగానే కాస్త కంగారు పడ్డా. అయితే.. నిదానంగా అలవాటు పడ్డా. కొత్త నగరంలో కొత్త సంస్కృతిని ఆకళింపు చేసుకున్నా. ముఖ్యంగా తెలుగు భాషపై ఇష్టం, ఆసక్తి రెండూ పెరిగాయి. ఆ పదాలు పలికే విధానం, శబ్దం నాకు నచ్చాయి.' అంటున్నది కేరళ కుట్టి మాళవిక మోహనన్. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ 'ది రాజాసాబ్' గురించి ఆమె మాట్లాడింది. అందులో తన పాత్ర గురించీ, అనుభవాల గురించి ఆసక్తికరంగా వెల్లడించింది. "ది రాజాసాబ్' హారర్ కామెడీ మూవీ. ఇప్పటివరకూ నేను చేయని జోనర్. చాలా సినిమాల్లో హీరో పాత్ర ఎదిగే కొద్దీ స్త్రీ పాత్ర తగ్గిపోతూవుంటుంది. కానీ 'ది రాజాసాబ్'లో అలాకాదు. ఇందులో ఆద్యంతం నా పాత్ర బలమైనదే. అద్భుతమైన సన్నివేశాల్లో నటించాను. 'బాహుబలి' నుంచి ప్రభాస్‌కి నేను పెద్ద ఫ్యాన్. ఆయనతో కలిసి పనిచేయాలని కలలు కన్నా. సెట్‌లో ఆయన్ను చూసి ఆశ్చర్యపోయా. అంతపెద్ద స్టార్ చాలా నార్మల్‌గా ఉంటారు. సపోర్టివ్ కూడా. ఆయన ఉన్న ప్రదేశాన్నంతా కంఫర్టబుల్‌గా మార్చేస్తారు. మనతో సరదాగా గడుపుతారు. సెట్‌లో ఉన్న టీమ్ మొత్తానికీ మంచి ఫుడ్‌ని పంపిస్తారు. దగ్గరుండి బిర్యానీ తినిపిస్తారు.. కామెడీ టైమింగ్‌తో నవ్విస్తారు. నిజంగా ప్రభాస్ చాలా స్వీట్.' అంటూ తెగ పొగిడేసింది మాళవిక మోహనన్.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492